

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 08, సెప్టెంబర్ 2026 16 పేజీలు



పుష్కర వైభవానికి ధర్మపురి సిద్ధం..!

రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు

పుష్కరాల నాటికి భక్తులకు మెరుగైన వసతులు .. గోదావరి పుష్కరాలను వైభవంగా నిర్వహిస్తాం.

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క..

ధర్మపురి, ప్రభాతవార్త: రానున్న గోదావరి పుష్కరాల్లో భాగంగా ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధికి రూ . 200 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, 2027 లో నిర్వహించే గోదావరి పుష్కరాలను వైభవంగా నిర్వహిస్తామని ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ఉగ్ర నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు సోమవారం తెల్లవారుజామున మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుతో కలిసి భూమిపూజ నిర్వహించారు.



లో 2



ఏసిబి వలలో హుజురాబాద్ డిప్యూటీ జైలర్

బినామీగా పెట్రోల్ బంక్ ఆపరేటర్... ఇద్దరి అరెస్ట్

మెరుగైన వసతులు కల్పిస్తానంటూ రూ.10 వేలు డిమాండ్ .. ములాఖత్‌లకు అనుమతి..

ఖమ్మం జైలుకు బదిలీ కాకుండా చూస్తానని హామీ

పెట్రోల్ బంక్ ఆపరేటర్ ద్వారా నగదు తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: జైలులో ఉన్న ఖైదీకి ప్రత్యేక సదుపాయాలు కల్పించేందుకు లంచం డిమాండ్ చేసిన హుజూరాబాద్ సబ్‌జైలు డిప్యూటీ జైలర్ ఏసీబీ వలకు చిక్కారు. ఖైదీకి మెరుగైన వసతులు కల్పించడం, ములాఖత్‌లకు అనుమతించడం, ఖమ్మం జైలుకు బదిలీ కాకుండా చూస్తానంటూ రూ.10 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ మొత్తాన్ని తనకు బదులుగా పెట్రోల్ బంక్ ఆపరేటర్ ద్వారా తీసుకుంటుండగా కరీంనగర్ ఏసీబీ అధికారులు పక్కాప్రణాళికతో దాడి చేసి పట్టుకున్నారు. ఈ ఘటన హుజూరాబాద్‌లో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది.

ఖైదీకి వసతుల పేరిట

కాసుల కక్కుర్తి...

లో 2

నెలాఖరుకు
చేతులెత్తేస్తున్న కుటుంబాలు
బియ్యం నుంచి నూనె వరకు..
ఏది ముట్టుకున్నా మంట
పప్పు తగ్గింది.. కూర తగ్గింది..
పొదుపూ ఆవిరైంది!

ధరల దెబ్బ.. వంటింటి బడ్జెట్‌కు చిల్లు..

బతుకు బేజారు..!



ఒకప్పుడు
నెల జీతంతో ఇంటి ఖర్చులు పోను
ఎంతో కొంత మిగిలేది. ఇప్పుడు జీతం అదే..
కానీ సరుకుల సంచి మాత్రం చిన్నదైపోతోంది!
మార్కెట్‌కు రూ.2 వేలు తీసుకెళ్తే గతంలో వచ్చినన్ని
సరుకులు ఇప్పుడు రావడం లేదు. బియ్యం, పప్పు,
నూనె, కూరగాయలు.. ఒక్కొక్కటిగా ధరలు
పెరుగుతుండటంతో సామాన్యుడి వంటింటి లెక్కలు
తారుమారవుతున్నాయి. ఆదాయం
పెరగకపోయినా బతకడానికి అయ్యే ఖర్చు మాత్రం
పెరుగుతోంది.
గోదావరిఖని ప్రభాతవార్త

లో 2

ఖైదీకి వసతుల పేరిట కాసుల కక్కుర్తి...

ఏసిబి వలలో హుజురాబాద్ డిప్యూటీ జైలర్

బినామీగా పెట్రోల్ బంక్ ఆపరేటర్... ఇద్దరి అరెస్ట్

మెరుగైన వసతులు కల్పిస్తానంటూ రూ.10 వేలు డిమాండ్

ములాఖత్‌లకు అనుమతి..

ఖమ్మం జైలుకు బదిలీ కాకుండా చూస్తానని హామీ

పెట్రోల్ బంక్ ఆపరేటర్ ద్వారా నగదు తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

జైలులో ఉన్న ఖైదీకి ప్రత్యేక సదుపాయాలు కల్పించేందుకు లంచం డిమాండ్ చేసిన హుజూరాబాద్ సబ్‌జైలు డిప్యూటీ జైలర్ ఏసీబీ వలకు చిక్కారు. ఖైదీకి మెరుగైన వసతులు కల్పించడం, ములాఖత్‌లకు అనుమతించడం, ఖమ్మం జైలుకు బదిలీ కాకుండా చూస్తానంటూ రూ.10 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ మొత్తాన్ని తనకు బదులుగా పెట్రోల్ బంక్ ఆపరేటర్ ద్వారా తీసుకుంటుండగా కరీంనగర్ ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో దాడి చేసి పట్టుకున్నారు. ఈ ఘటన హుజూరాబాద్‌లో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది.

ఖైదీకి సదుపాయాల పేరుతో..

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ సబ్‌జైలులో డిప్యూటీ జైలర్‌గా నాంపల్లి దేవేందర్ (46) విధులు నిర్వహిస్తున్నారు. ఈ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఓ వ్యక్తికి సంబంధించి ఆయన మామకు మెరుగైన వసతులు కల్పించేందుకు దేవేందర్ రూ.10 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. జైలులో ఖైదీకి అనుకూలంగా వ్యవహరించడంతో పాటు ములాఖత్‌లకు అవకాశం కల్పిస్తానని, ఖమ్మం జైలుకు బదిలీ కాకుండా చూస్తానని చెప్పి నగదు డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు.లంచం ఇవ్వడం ఇష్టం లేని బాధితుడు ఈ విషయాన్ని కరీంనగర్ ఏసీబీ అధికారుల దృష్టికి తీసుకెళ్లాడు. ఫిర్యాదును స్వీకరించిన అధికారులు విషయాన్ని పరిశీలించి, ఆరోపణలు నిజమని నిర్ధారించుకున్న అనంతరం నిందితుడిని పట్టుకునేందుకు ప్రణాళిక రూపొందించారు.

పక్కా వ్యూహంతో వల

ఏసీబీ అధికారులు పక్కా వ్యూహంతో నిందితుడిని పట్టుకునేందుకు వల పన్నారు. ఫిర్యాదుదారుడి నుంచి నేరుగా నగదు తీసుకోకుండా.. తనకు తెలిసిన వ్యక్తి ద్వారా డబ్బులు తీసుకునేలా డిప్యూటీ జైలర్ దేవేందర్ ఏర్పాట్లు చేసినట్లు అధికారులు గుర్తించారు.ఈ క్రమంలో హుజూరాబాద్‌లోని ఇండియన్ ఆయిల్ సబ్‌జైలు పెట్రోల్ బంక్ ఆపరేటర్ రావుల హరీశ్ (30) ద్వారా రూ.10 వేల నగదు అందుకునేలా ఏర్పాట్లు జరిగినట్లు తెలిపారు.

రూ.10 వేలు తీసుకుంటుండగా..

సోమవారం సాయంత్రం సుమారు 5.45 గంటల సమయంలో ఏసీబీ అధికారులు ముందస్తు ప్రణాళిక ప్రకారం అక్కడికి చేరుకున్నారు. డిప్యూటీ జైలర్ దేవేందర్ సూచనల మేరకు పెట్రోల్ బంక్ ఆపరేటర్ రావుల హరీశ్ రూ.10 వేల నగదును స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు ఒక్కసారిగా దాడి చేశారు.ఈ సందర్భంగా హరీశ్ వద్ద ఉన్న నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం రసాయన పరీక్షలు నిర్వహించి నగదును స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. లంచం వ్యవహారంలో డిప్యూటీ జైలర్ దేవేందర్ పాత్రను నిర్ధారించిన అధికారులు ఆయనను కూడా అదుపులోకి తీసుకున్నారు.

ఇద్దరిపై కేసు నమోదు

ఈ కేసులో డిప్యూటీ జైలర్ నాంపల్లి దేవేందర్‌ను ఏ1గా, పెట్రోల్ బంక్ ఆపరేటర్ రావుల హరీశ్‌ను ఏ2గా పేర్కొంటూ ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. లంచం డిమాండ్ చేయడం, స్వీకరించేందుకు మధ్యవర్తిగా వ్యవహరించడం వంటి అంశాలపై దర్యాప్తు చేపట్టారు.లంచం వ్యవహారంలో మరెవరైనా పాత్ర ఉందా? అనే కోణంలోనూ అధికారులు విచారణ జరుపుతున్నట్లు సమాచారం. నిందితుల నుంచి మరిన్ని వివరాలు సేకరించే పనిలో ఏసీబీ అధికారులు ఉన్నారు.

ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరు

పట్టుబడిన డిప్యూటీ జైలర్ దేవేందర్, పెట్రోల్ బంక్ ఆపరేటర్ హరీశ్‌లను కరీంనగర్‌లోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు అధికారులు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు.

లంచం అడిగితే సమాచారం ఇవ్వండి

ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది లంచం డిమాండ్ చేస్తే ప్రజలు భయపడకుండా ఏసీబీకి ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. ప్రభుత్వ ఉద్యోగి ఎవరైనా తమ పనిని చేసేందుకు లంచం అడిగితే వెంటనే అవినీతి నిరోధక శాఖను సంప్రదించాలని కోరారు.ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్: 1064 వాట్సాప్ నంబర్: 9440446106లంచం తీసుకోవడం, ఇవ్వడం రెండూ చట్టపరంగా నేరమని, ప్రభుత్వ వ్యవస్థలో అవినీతికి తావులేకుండా చర్యలు తీసుకుంటామని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు.



గోదావరి పుష్కరాల అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో వేగవంతం చేయాలి

దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్

సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: గోదావరి పుష్కరాల సందర్భంగా టైర్-1లో ప్రతిపాదించిన అన్ని అభివృద్ధి పనులు అమలయ్యేలా అవసరమైన కార్యాచరణ ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్, కమిషనర్ హనుమంతరావుతో కలిసి సంబంధిత జిల్లా కలెక్టర్లతో గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీరాములుతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాల టైర్-1లో ప్రతిపాదించిన అభివృద్ధి పనులన్నీ సకాలంలో అమలయ్యేలా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రతిపాదనలు, పరిపాలనా ప్రక్రియలకే పరిమితం కాకుండా వీలైనంత త్వరగా పనులను క్షేత్రస్థాయిలో



ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని, అవసరమైన భూసేకరణ ప్రతిపాదనలను ప్రభుత్వానికి వెంటనే పంపి టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని శంకుస్థాపనలు నిర్వహించి, వనరులను ముందుగానే సమకూర్చుకోవాలని తెలిపారు. దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ, పుష్కరాల పనుల పర్యవేక్షణకు ప్రతి జిల్లాకు ఒక నోడల్ అధికారిని నియమించినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను ముందస్తు ప్రణాళికతో పూర్తి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాధితుల సమస్యలను చట్టబద్ధంగా, సత్వరమే పరిష్కరించాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: ప్రజల సమస్యలను చట్టబద్ధంగా, పారదర్శకంగా, సత్వరమే పరిష్కరించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రతి ఫిర్యాదుదారుడితో స్వయంగా మాట్లాడి వారి సమస్యను తెలుసుకున్న సీపీ, ఫిర్యాదులను చట్టబద్ధంగా, పారదర్శకంగా, సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా నేరుగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ప్రజలకు పారదర్శకమైన పోలీసు సేవలు అందించడమే తమ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ పరిపాలన కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.



బతుకు బేజారు!

ధరల దెబ్బ..వంటింటి బడ్జెట్‌కు చిల్లు..

నెలాఖరుకు చేతులెత్తేస్తున్న కుటుంబాలు

బియ్యం నుంచి నూనె వరకు.. ఏది ముట్టుకున్నా మంట

పప్పు తగ్గింది.. కూర తగ్గింది.. పొదుపూ ఆవిరైంది!

గోదావరిఖని ,ప్రభాతవార్త:

ఒకప్పుడు నెల జీతంతో ఇంటి ఖర్చులు పోను ఎంతో కొంత మిగిలేది. ఇప్పుడు జీతం అదే.. కానీ సరుకుల సంచి మాత్రం చిన్నదైపోతోంది! మార్కెట్‌కు రూ.2 వేలు తీసుకెళ్తే గతంలో వచ్చినన్ని సరుకులు ఇప్పుడు రావడం లేదు. బియ్యం, పప్పు, నూనె, కూరగాయలు.. ఒక్కొక్కటిగా ధరలు పెరుగుతుండటంతో సామాన్యుడి వంటింటి లెక్కలు తారుమారవుతున్నాయి. ఆదాయం పెరగకపోయినా బతకడానికి అయ్యే ఖర్చు మాత్రం పెరుగుతోంది. ఇదే ఇప్పుడు మధ్యతరగతి కుటుంబాల అతిపెద్ద ఆందోళన.సోనామసూరి బియ్యం కిలో రూ.65-75 వరకు పలుకుతుండటంతో నెలకు రెండు బస్తాలు కొనేవారిపై వందల రూపాయల అదనపు భారం పడుతోంది. వంటనూనె లీటరు రూ.185-195కు చేరింది. కందిపప్పు, మినపప్పు ధరలు రూ.120-135 వరకు ఉండటంతో పప్పు వంటలు ఇప్పుడు చాలామంది ఇళ్లలో లెక్క చూసుకుని చేయాల్సిన పరిస్థితి.వంటనూనెల ధరలు గత ఏడాదితో పోలిస్తే గణనీయంగా పెరిగినట్లు మార్కెట్ నివేదికలు కూడా సూచిస్తున్నాయి. కూరగాయల ధరల మంట వేరే. ఉల్లి కిలో రూ.60-70కు చేరితే.. అల్లం, వెల్లుల్లి ధరలు మరింత మండుతున్నాయి. ఫలితంగా కూరలో కూరగాయల మోతాదు తగ్గుతోంది. పప్పులో పప్పు తగ్గుతోంది. నూనె వినియోగంపై కుటుంబాలు పొదుపు పాటిస్తున్నాయి. ఖర్చు తగ్గించుకునే క్రమంలో ఆహార నాణ్యతపై రాజీ పడాల్సిన పరిస్థితి వస్తోంది.ధరల పెరుగుదల ప్రభావం మార్కెట్ సంచితో ఆగడం లేదు. పిల్లల చదువులు, వైద్యం, ఇంటి అద్దె, విద్యుత్తు, రవాణా వంటి తప్పనిసరి ఖర్చుల తర్వాత మిగిలేది స్వల్పమే. నిత్యావసరాల ధరలు పెరగడంతో అత్యవసరాల కోసం దాచుకున్న పొదుపును ఖర్చు చేయాల్సి వస్తోంది. పెళ్లి, చదువు, వైద్యం వంటి పెద్ద అవసరాల కోసం దాచుకున్న డబ్బు.. నెలవారీ కిరాణా ఖర్చులకే కరిగిపోతోంది. వాతావరణ ప్రతికూలతలు, పంటల దిగుబడి, సరఫరా అంతరాయాలు, రవాణా వ్యయాలు, అంతర్జాతీయ పరిణామాలు.. ధరలపై ప్రభావం చూపుతున్నాయి. మార్కెట్‌లో ధరల హెచ్చుతగ్గులు ఎంత సహజమైనా.. సామాన్యుడి ఆదాయం మాత్రం అంత వేగంగా పెరగడం లేదు.ధరల నియంత్రణకు ప్రభుత్వం మార్కెట్ జోక్యం చేపడుతున్నా.. ఆ చర్యల ఫలితం చిల్లర మార్కెట్‌లో కనిపించాల్సి ఉంది. రైతుబజార్లు, ప్రత్యేక కౌంటర్ల ద్వారా సరసమైన ధరలకు సరుకులు అందేలా చర్యలు వేగవంతం చేయాల్సిన అవసరం ఉంది.ధరల పెరుగుదల అంటే కేవలం కిలోకు రూ.10 పెరగడం కాదు.. ఒక కుటుంబం నెల బడ్జెట్‌లో ఒక కోరికను చంపడం, ఒక అవసరాన్ని వాయిదా వేయడం, ఒక పొదుపును కరిగించడం. మార్కెట్‌లో పెరిగిన ప్రతి రూపాయి.. సామాన్యుడి ఇంట్లో ఒక భారంగా మారుతోంది.

సైబర్ నేరాల నివారణలో సైబర్ వారియర్స్ క్రియాశీలకంగా వ్యవహరించాలి

రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త: బాధితులు కోల్పోయిన డబ్బును రికవరీ చేయడమే లక్ష్యంగా పోలీసు శాఖ పనిచేస్తోందని, సైబర్ నేరాల కట్టడిలో సైబర్ వారియర్స్ కీలక పాత్ర పోషిస్తున్నారని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా తెలిపారు. సోమవారం రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సైబర్ వారియర్స్‌తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీపీ అంబర్ కిశోర్ ఝాతో పాటు టీజీసీఎస్‌బీ ఎస్పీ సాయి శ్రీ ముఖ్య అతిథులుగా పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా టీజీసీఎస్‌బీ ఎస్పీ సాయి శ్రీ మాట్లాడుతూ, సైబర్ నేరాల స్వభావంపై అవగాహన పెంచుకుంటూ, వినాయక చవితి మండపాలలో సైబర్ అవగాహన పోస్టర్లను విధిగా ప్రదర్శించాలని సూచించారు. జి.ఆర్.ఎం, ఎం.ఆర్.ఎం, సమన్వయ పోర్టల్, ఎన్.సి.ఆర్.పి పోర్టల్, టిప్‌లైన్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టి పెండెన్సీ లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిశోర్ ఝా మాట్లాడుతూ, ఫిర్యాదులపై తక్షణమే స్పందించి ఫస్ట్ రెస్పాండర్స్‌గా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. సైబర్ వారియర్స్‌కు అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని, నిందితులు మరియు బాధితుల ఖాతాల వివరాలు, లింకులను కచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీజీసీఎస్‌బీ ఎస్పీ సాయిశ్రీ, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ డీఎస్పీ వెంకటరంగా రెడ్డి, రాణా ప్రతాప్, పోలీస్ కమిషనర్ సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాస్, మారుతి, క్రాంతి, సీసీ సందీప్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

హోదా పెరగడం బాధ్యతలు మరింత పెరగడానికి సూచిక

పదోన్నతి పొందిన నలుగురు ఏ.ఎస్.ఐ లకు ఎస్పీ అశోక్ కుమార్ శుభాకాంక్షలు



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో హెడ్ కానిస్టేబుళ్లుగా విధులు నిర్వహిస్తూ ఏఎస్ఐలుగా పదోన్నతి పొందిన మల్లారెడ్డి, మునియ్య, ఎం.డి. నసీర్ ఖాన్, మహమ్మద్ ఇలియాస్ అహ్మద్‌లు సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్పీ పదోన్నతి పొందిన నలుగురు పోలీస్ సిబ్బందికి ఏఎస్ఐ హోదాకు సంబంధించిన స్టార్ చిహ్నాలను అలంకరించి, పదోన్నతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పదోన్నతి అనేది కేవలం హోదా పెరగడం మాత్రమే కాకుండా, బాధ్యతలు కూడా మరింత పెరగడానికి సూచిక అని అన్నారు. పెరిగిన బాధ్యతలను క్రమశిక్షణ, నిజాయితీ, అంకితభావంతో నిర్వర్తించాలని సూచించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం, గౌరవం మరింత పెరిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.

అంతర్జాతీయ అవార్డుకు జగిత్యాల కానిస్టేబుల్ నల్లాల విజయ్ కుమార్ ఎంపిక

లూసియానా రీసెర్చ్ యూనివర్సిటీ ప్రదానం చేసిన అంబేడ్కర్ ఇంటర్నేషనల్ అవార్డు2026



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న నల్లాల విజయ్ కుమార్ అందిస్తున్న విశేష సామాజిక సేవలకు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు లభించింది. అమెరికాలోని లూసియానా రీసెర్చ్ యూనివర్సిటీ 2026 సంవత్సరానికి గాను సామాజిక సేవా విభాగంలో ఆయనను ప్రతిష్టాత్మక ఖిఅంబేడ్కర్ ఇంటర్నేషనల్ అవార్డుఖికు ఎంపిక చేసింది.ఈ మేరకు మహారాష్ట్రలోని పూణేలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రతినిధులు విజయ్ కుమార్‌కు మెమెంటో,మెడల్, ప్రశంసా పత్రం అందజేసి ఘనంగా సత్కరించారు.కానిస్టేబుల్ విజయ్ కుమార్ తన స్వంత ఖర్చులతో నిరుపేద యువకులకు పోలీసు ఉద్యోగాల కోసం ఉచిత కోచింగ్ ఇప్పించగా, అందులో నలుగురు యువకులు కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు.అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్లను పంపిణీ చేయడంతో పాటు గుడుంబా నిర్మూలనలో కీలక పాత్ర పోషించారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా క్రీడల వైపు మళ్లించేలా నిరంతరం కృషి చేస్తున్నారు.వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా పలు గ్రామాల్లో సుమారు 40 నుండి 45 ట్రాక్టర్ల మట్టితో గుంతలను పూడ్పించి చదును చేయించడమే కాకుండా,రోడ్లపై ఉన్న గుంతలను సైతం స్వంత ఖర్చులతో పూడ్చి ప్రమాదాల నివారణకు తోడ్పడ్డారు. సాంస్కృతిక కళాబృందాల ద్వారా గ్రామాల్లో మూఢనమ్మకాలు ,అంటరానితనం నిర్మూలన, విద్య యొక్క ఆవశ్యకతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఆయన సేవలకు గాను అంతర్జాతీయ అవార్డు రావడం పట్ల జగిత్యాల టౌన్ సీఐ కరుణాకర్,జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎన్నం కిషన్ రెడ్డి,తోటి పోలీస్ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ విజయ్ కుమార్‌ను అభినందించారు.తన సేవలను గుర్తించి అవార్డు రావడానికి సహకరించిన లూసియానా యూనివర్సిటీ తెలంగాణ కోఆర్డినేటర్ డాక్టర్ కాయితి శంకర్‌కు ఈ సందర్భంగా విజయ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



తల్లిదండ్రులను

ఇంట్లోంచి గెంటేసిన కొడుకులు

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా లోని మల్యాల మండలం సర్వాపూర్ గ్రామానికి చెందిన రామంచ సాయబు భూమయ్య(87), మల్లవ్వ (85)అనే వృద్ధ తల్లి దండ్రులను అనారోగ్యాలతో భాదలు పడుతున్నప్పటికీ పోషించక వేధింపులకు గురిచేస్తు ఇంట్లోంచి వెళ్ళ గొట్టిన కనికరం లేని కొడుకులపై తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది హరి అశోక్ కుమార్ సాయంతో జగిత్యాల ఆర్డీవో కు ఫిర్యాదు చేయగా కొడుకులపై వృద్ధ తల్లి దండ్రుల సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేశారు. అనంతరం ఆ వృద్ధ తల్లి దండ్రులు సీనియర్ సిటిజెన్స్ కా ర్యాలయంలో విలేకరులకు తమ గోడును ఏడుస్తు వినిపించారు. మా ఇద్దరు కొడుకులకు ఎకరం భూమి ఇచ్చామని, మేము కట్టు కున్న పాత ఇల్లు కూల్చి వేసి ఇద్దరు చెరో ఇల్లు కట్టుకున్నారని వారి ఇండ్లలో ఉంచుకోక పోషించక మమ్మల్ని వెళ్లగొట్టితే అదే గ్రామంలో ఉన్న చర్చిలో దుర్భర పరిస్థితుల్లో ఉంటూ బతుకుతున్నామని కన్న తల్లి దండ్రుల మైన మాకు ఓ రెండు గదుల చిన్న ఇల్లు కట్టించి, మాకు పోషణ, వైద్య ఖర్చు ల కింద ప్రతి నెల రూ. 20 వేలు ఇద్దరు కొడుకుల నుంచి ఇప్పించాలని, ఇల్లు కట్టించే వరకు మాకు నివాస వసతి కల్పించాలని వారు ఆర్డీ ఓ ను కోరామన్నారు., ఈ రోజు మాకు భోజనం, వసతి సౌకర్యాలు కల్పించి సాయం చేసిన సీనియర్ సిటిజన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన సాయం తో జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. వారి వెంట సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,వృద్ధుల సంరక్షణ కాన్సిలియేషన్ అధికారులు పి. సి.హన్మంత్ రెడ్డి, వి. ప్రకాష్ రావు, ప్రభుత్వం కమిటీ సభ్యులు కండ్ల గంగాధర్, పబ్బా శివానందం లు ఉన్నారు.

అత్యాచారం కేసులో

పదేళ్ల కఠిన కారాగార శిక్ష

రూ.10వేల జరిమానా విధించిన పెద్దపల్లి జిల్లా కోర్టు

పెద్దపల్లి, ప్రభాతవార్త: మానసిక వికలాంగురాలిపై అత్యాచారం కేసులో నేరస్తునికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ పెద్దపల్లి జిల్లా కోర్టు తీర్పు ఇచ్చింది. ఎలిగేడు మండలానికి చెందిన బాధితురాలు మానసిక వికలాంగురాలు కాగా, 2023 జూలై 14న తల్లిదండ్రులు వ్యవసాయ పనులకు వెళ్లిన సమయంలో లాలపల్లికి చెందిన న్యాతారి రామయ్య ఇంట్లోకి చొరబడి బలవంతంగా అఘాయిత్యానికి పాల్పడ్డాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపుతానని బెదిరించగా, సాయంత్రం ఇంటికి వచ్చిన తల్లిదండ్రులకు బాధితురాలు జరిగిన విషయాన్ని కన్నీటిపర్యంతమై వివరించింది. వెంటనే జూలపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ ఐ ఏ. వెంకటకృష్ణ కేసు నమోదు చేశారు. ఆ తర్వాత సుల్తానాబాద్ సీ ఐ కే. జగదీశ్ దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. పెద్దపల్లి జిల్లా కోర్టులో నడిచిన ఈ కేసు విచారణలో భాగంగా న్యాయమూర్తి కే. సునీత సాక్ష్యాధారాలను పరిశీలించి, నేరం రుజువు కావడంతో న్యాతారి రామయ్యకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, 10వేల రూపాయల జరిమానా విధించారు. అలాగే బాధితురాలికి 4,00,000 రూపాయల ఆర్థిక సహాయం అందించాలని డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ అథారిటీకి ఉత్తర్వులు ఇచ్చారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవీందర్ గట్టి సాక్ష్యాలను కోర్టు ముందుంచి సమర్థ వాదనలు వినిపించారు. నిందితుడికి శిక్ష పడేలా నిరంతరం శ్రమించిన పెద్దపల్లి డీసీపీ భూక్య రాంరెడ్డి, ఏసీపీ జి. కృష్ణ పర్యవేక్షణలో పనిచేసిన పొన్నమనేని రంజిత్ రావు, సుల్తానాబాద్ సీఐ, ఎలిగేడు ఎస్ ఐ ఎల్. మధుకర్, కోర్ట్ కానిస్టేబుల్ పి. శ్రీనివాస్, హెచ్ సీ లైసన్ ఆఫీసర్ పి. కోటేశ్వరరావు, హెచ్ సీ, భరోసా లీగల్ కౌన్సిలర్ ఎం.సంధ్యరాణిలను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

నేరాలు-దారుణాలు



మెడికల్ బోర్డులో అన్యాయం

బాధితులకు మరోసారి పరీక్షలు నిర్వహించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి మెడికల్ బోర్డులో తీవ్ర అనారోగ్యంతో ఉన్న కార్మికులకు అన్యాయం జరుగుతున్నదని టీబీజీకేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి ఆరోపించారు. బైపాస్ సర్జరీ, క్యాన్సర్, ఊపిరితిత్తులు, కాలేయం, మోకాళ్ల సమస్యలతో బాధపడుతున్న వారినీ విధులకు అర్హులుగా ప్రకటించారని తెలిపారు. సోమవారం గోదావరిఖని యూనియన్ కార్యాలయంలో మెడికల్ బోర్డు బాధితులు నాయకులను కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఆరోగ్య పరిస్థితిపై కార్పొరేట్ ఆసుపత్రుల వైద్యులతో పరీక్షలు చేయించాలని బాధితులు కోరుతున్నారని చెప్పారు. మెడికల్ బోర్డు విషయంలో కార్మికుల ఆందోళనను యాజమాన్యం గుర్తించాలని కోరారు. ప్రతి నెల మూడు మెడికల్ బోర్డులు నిర్వహించి, వంద శాతం ఇన్వాలిడేషన్ చేయాలని కోరారు. గత బోర్డులో విధులు నిర్వహించుకోవచ్చని ఉత్తర్వులు పొందిన వారికి మరోసారి బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో పర్లపల్లి రవి, వాసర్ల జోసెఫ్, రవీందర్, దారమళ్ల ముత్తయ్య, బిక్షపతి, ప్రభాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి కేసులో ఏడుగురికి ఆరు నెలల జైలు శిక్ష

ఒక్కొక్కరికి రూ.10 వేల జరిమానా

ఓదెల,ప్రభాతవార్త: గంజాయి అక్రమ రవాణాకు సంబంధించిన కేసులో ఏడుగురు నిందితులకు పెద్దపల్లి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు ఆరు నెలల జైలు శిక్ష లేదా రూ.10 వేల చొప్పున జరిమానా విధించింది. పోత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రైం నం.164/2021, ఎస్సీ నం.37/2022 కేసులో నిందితులు దరవత్ రకుమార్, గజ్జెల్లి వినయ్, మాటూరి సాయి నిఖిల్, గజుల ఉమాశంకర్, కుమ్మరి వంశీకృష్ణ, నూనావత్ రాజునీకాంత్, భూక్య సాయికుమార్‌లను కోర్టు దోషులుగా నిర్ధారించింది. ఎన్ డిపిఎస్ చట్టంలోని సెక్షన్లు 20(బి)(), 28, 29 ఆర్/డబ్ల్యూ 8(ఈ) కింద కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవి సమర్థవంతంగా వాదనలు వినిపించారు. డిసిపి రామ్ రెడ్డి,ఏసిపి గజ్జి కృష్ణ పర్యవేక్షణలో సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టడంలో సహకరించిన సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు, పోత్కపల్లి ఎస్సై సన్నత్ కుమార్ కు కోర్ట్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ఇతరులకు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

రైతుల కోసం ఎమ్మెల్యే అలుపెరగని పోరాటం...

రోళ్లవాగు అనుమతులపై పి.సి.సి.ఎఫ్ తో కీలక భేటీ..!

బీర్ పూర్ ప్రభాత వార్త.బీర్ పూర్ మండల ప్రజల దశాబ్దాల స్వప్నమైన రోళ్లవాగు ప్రాజెక్టుకు అటవీ శాఖ అనుమతులు వేగవంతం చేయడమే లక్ష్యంగా జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ముమ్మర ప్రయత్నాలు చేస్తూ నిర్విరామంగా కృషి చేస్తున్నారు. ఈ క్రమంలోనే అటవీ శాఖ అత్యున్నత అధికారి, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ వినయ్ కుమార్ ని వారి కార్యాలయంలో స్వయంగా కలిసిన ఎమ్మెల్యే, రోళ్లవాగు ప్రాజెక్టుకు సంబంధించిన అటవీ భూముల అనుమతి ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. అదే వేదికపై జూమ్ సమావేశం – ముందడుగులు: ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చొరవతో వెంటనే స్పందించిన పి.సి.సి.ఎఫ్ వినయ్ కుమార్, ఇరిగేషన్ ఎస్.ఇ, జిల్లా అటవీ అధికారితో అక్కడికక్కడే జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఈ నెల 10వ తేదీన మరో ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక స్క్రీనింగ్ కమిటీని కూడా వేస్తున్నట్లు ప్రకటించారు.



ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాలలో వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ స్పష్టం చేశారు. ఈ మేరకు గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీసు శాఖ తరఫున మార్గదర్శకాలను జారీ చేశారు. మండపాలు ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరూ పోలీసు శాఖ రూపొందించిన అధికారిక పోర్టల్ ద్వారా ఎలాంటి రుసుము లేకుండా ఆన్‌లైన్‌లో విధిగా వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజా రవాణాకు, అత్యవసర వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ శాఖ అనుమతితోనే కనెక్షన్లు తీసుకోవాలని, షార్ట్ సర్క్యూట్లు జరగకుండా నాణ్యమైన షెడ్లను ఏర్పాటు చేయాలని హెచ్చరించారు. ప్రతి మండపం వద్ద తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు, అగ్నిప్రమాదాల నివారణకు ఇసుక డ్రమ్ములు, నీరు, ఫైర్ ఎక్స్టింగ్విషర్లను అందుబాటులో ఉంచాలని కోరారు. మండపాల నిర్వహణ పూర్తి బాధ్యత నిర్వాహకులదేనని స్పష్టం చేస్తూ, 24 గంటల పాటు నలుగురు వాలంటీర్లు విధుల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉత్సవాల్లో శబ్ద కాలుష్యాన్ని నియంత్రించేందుకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని ఎస్పీ తెలిపారు. మండపాల్లో, శోభాయాత్రలో డీజేల వినియోగాన్ని పూర్తిగా నిషేధించారు. కేవలం పోలీస్ అనుమతితో చిన్న స్పీకర్లలో భక్తి గీతాలను మాత్రమే రాత్రి 10 గంటల వరకు వినియోగించాలని ఆదేశించారు. మండపాల వద్ద మద్యం సేవించడం, జూదం ఆడడం, అసభ్యకర నృత్యాలు చేయడం, ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం లేదా ప్రసంగాలు చేయడం వంటివి చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. నిమజ్జన శోభాయాత్రను మధ్యాహ్నమే ప్రారంభించి నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని, టపాసులు పేల్చడం మరియు ఇతరులపై రంగులు చల్లడం పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు. శోభాయాత్రలో పాల్గొనే వాహనాలన్నీ సరైన ధ్రువపత్రాలు, కండిషన్‌లో ఉండాలని, డ్రైవర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని, ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. మండపాల్లో ఏర్పాటు చేసే పాయింట్ బుక్స్ ద్వారా నిత్యం తనిఖీలు నిర్వహించే పోలీసు సిబ్బందికి నిర్వాహకులు పూర్తి సహకారం అందించి, పండుగను విజయవంతం చేయాలని జిల్లా ప్రజలను కోరారు.

పోలీస్‌లు ప్రజాస్వామ్య రక్షకులా లేక అడ్డంకులా..?



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త : తెలంగాణ ప్రజాస్వామ్య చరిత్రలో అసెంబ్లీ ఎదుట పరిణామాలు హేయమైన ఆందోళన కలిగించేలా ఉన్నాయని పోలీస్లు ప్రజాస్వామ్య రక్షకులా లేక అడ్డంకులా..? ప్రతిపక్ష గొంతు నొక్కడమే ప్రజా స్వామ్యమా? అని కోరుట్ల పట్టణ, మండలం లీగల్ సెల్ చీఫ్ కన్వీనర్ బైరి విజయ్ కుమార్ అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రతిపక్ష ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీకెళ్లి ప్రజా సమస్యలను ప్రస్తావించడం హక్కు అని అలాంటి ప్రజాప్రతినిధుల పోలీసుల చేత అడ్డుకోవడం, అరెస్టులు చేయడం, తోపు లాటలకు దారితీసి గాయాల య్యేలా ప్రజాస్వామ్య స్ఫూర్తి కి విరుద్ధమన్నారు.

గణేశ నవదుర్గ మండలి అధ్యక్షులు పదవికి కటుకం గణేష్ రాజీనామా



కోరుట్ల ఆర్బన్, ప్రభాతవార్త : కోరుట్ల గణేశ నవదుర్గ మండలి అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తూ, గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణకు రాజీనామా పత్రాన్ని అందజేశారు. తన వ్యక్తిగత కారణాల వల్ల, సంఘానికి సమయం కేటాయించ లేక పోతున్నందున గణేశ నవదుర్గ మండలి అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. గణేశ నవదుర్గ మండలి క్రీయాశీలక సభ్యునిగా కొనసాగుతానని అన్నారు. గత మూడేళ్ల నుండి అన్ని విధాల సహకరించిన సంఘ క్రీయాశీలక సభ్యులకు, కార్యవర్గ సభ్యులకు గణేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

మున్సిపల్ కమిషనర్‌కు విన్నపం

కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్లలో గల మెట్పల్లి రోడ్డు డివైడర్ ఎండ్ నుండి సబ్ స్టేషన్ వరకు వీధిలైట్లు అలాగే తాత్కాలిక హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని 7వ వార్డు కౌన్సిలర్ గూగులవత్ శ్రీకాంత్, నాయకులు గుద్దేటి రాజేందర్ సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరుట్లలో గణపతి దుర్గాదేవి విగ్రహాల తయారీకి కోరుట్ల పట్టణం ప్రత్యేక గుర్తింపు పొందిందని, తెలంగాణలోని వివిధ జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా విగ్రహాల కొనుగోలు కోసం వ్యాపారులు భక్తులు కోరుట్లకు తరలివస్తుంటారన్నారు. కోరుట్ల, మెట్పల్లి రోడ్డుకు డివైడర్ ఎండి నుండి అర్బన్ కాలనీ చౌరస్తా సబ్ స్టేషన్ వరకు రోడ్డుకు రెండు వైపులా వీధిలైట్లు అమర్చి అలాగే తాత్కాలికంగా హైమాస్ లైట్లు ఏర్పాటు చేయగలరన్నారు. గతంలో చాలావరకు రోడ్డు చీకటిగా ఉన్నందున వాహనదారులకు పాదచారులకు ఎన్నోసార్లు యాక్సిడెంట్లు జరగగా కొన్ని సందర్భాలలో ప్రాణనష్టం కూడా జరిగిందని, ఈ విషయమై తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ను కోరామన్నారు.



హామీలు అమలు చేయాలని ధర్నా

ప్రజావాణిలో ఎంపీడీఓ కు, తహశీల్దార్ లకు వినతి

మేడిపల్లి, ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన



420 హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ప్రజావాణిలో ఎంపీడీఓ, తహసీల్దార్ లకు వినతి పత్రం అందజేశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి సర్పంచి మకిలి దాసు, తోజరావుపేట సర్పంచి గంగారెడ్డి, మేడిపల్లి ఉపసర్పంచి తోపారపు అర్జున్, దేశవేని కృష్ణ, హరీష్, చిపిరిశెట్టి మల్లారెడ్డి, మోతె చారి బాబు, శీను, హైమద్, అభిజిత్, మల్లేష్‌గౌడ్ , గాడి పెల్లి బాబు గౌడ్, నీలం నవీన్, రాజేందర్, జలంధర్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అనారోగ్య కారణాలతో వ్యక్తి ఆత్మహత్య

కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణంలోని అయ్యప్పగుట్ట కాలనీలో అనారోగ్యాల కారణాలతో ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం కాలనీకి చెందిన ఇర్నాల రాజేష్ (45) అనే వ్యక్తి లారీ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో రాజేష్ తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో మనస్థాపానికి గురైన రాజేష్ సోమవారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య భాగ్యతో నలుగురు కూతుళ్లు, కొడుకు ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు.



కోరుట్ల వార్త





హామీలు అమలు చేయాలంటూ బిఆర్ఎస్ ధర్నా

కోరుట్ల, ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారంటీలను అమలు చేయాలంటూ బిఆర్ఎస్ నాయకులు స్థానిక కార్గిల్ చౌరస్తాలో ధర్నా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, నిరుద్యోగులు, పేదలు, వృద్ధులకు ఇచ్చిన హామీల ను వెంటనే అమలు చేయాలన్నారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి లపై పోలీసులు అనుచితంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ, మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సరస్వతీ మాత ఆలయానికి భూమిపూజ

మేడిపల్లి, ప్రభాతవార్త : మండలంలోని కొండాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో సరస్వతీ మాత ఆలయ నిర్మాణానికి సోమవారం భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ యాగండ్ల సంజన శ్రీనివాస్, ఏపీసీ చైర్‌పర్సన్ రాధా, ఉపాధ్యాయులు, సదాలక్ష్మి, పూర్వ విద్యార్థి నాగరాజ్ ఆధ్వర్యంలో భూమి పూజ జరగగా, ఆలయ నిర్మాణానికి పాఠశాల 200425 ఎస్ఎస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు దాతలుగా సహకరించగా, సదాలక్ష్మి మేడం సరస్వతీ మాత విగ్రహ దాతగా ఇచ్చారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల సహకారంతో ఆలయ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మాట్లాడుతూ సరస్వతీ మాత ఆలయం నిర్మాణం విద్యార్థుల్లో జ్ఞానం, విద్యాభివృద్ధికి దోహదపడుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

స్పీకర్‌ను దుర్భాషలాడటం హేమమైన చర్య



కోరుట్ల, ప్రభాతవార్త : బిఆరెస్ ఎమ్మెల్యేలు తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను దుర్భాషలాడటం హేమమైన చర్య కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ చెరుకు సమ్మయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించవలసిన బిఆరెస్ ఎమ్మెల్యేలు తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ దుర్భాషలాడటం సరి కాదన్నారు. మొన్న జరిగిన ఎర్రవెల్లి ఫామ్ హౌస్ టిఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో సారాంశం మే స్పీకర్ పై అనుచిత మాటల దాడి, స్పీకర్, బిఆరెస్ శాసనమండలి సభ్యులు తాతా మధు, నవీన్ స్పీకర్ పై మాట్లాడిన భాష తెలంగాణ దళిత ప్రజల్ని కించపరిచేలా ఉందన్నారు.

సమ్మె నోటీసుతోనే ఒప్పందం

24 డిమాండ్లపై యాజమాన్యంతో అంగీకారం

సమ్మెతోనే సమస్యల పరిష్కారానికి మార్గం

అవగాహన లేకుండా విమర్శలు తగవు

గేట్ మీటింగ్‌ల్లో ఏఐటీయూసీ నేతలు



గోదావరిఖని,ప్రభాత వార్త: సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ ఇచ్చిన సమ్మె నోటీసు కారణంగానే 24 డిమాండ్లపై యాజమాన్యంతో ఒప్పందం కుదిరిందని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ తెలిపారు. ఒప్పందంపై అవగాహన లేకుండా ఇతర కార్మిక సంఘాలు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. సోమవారం ఆర్జీ1 ఏరియాలోని జీడీకే1 ఇంక్లైన్, ఓసీపీ5 గనుల వద్ద నిర్వహించిన గేట్ మీటింగ్‌ల్లో మాట్లాడారు.జూన్ 8న 31 డిమాండ్లతో గుర్తింపు సంఘం హోదాలో సమ్మె నోటీసు ఇచ్చిన అనంతరం ప్రాంతీయ కార్మిక కమిషనర్ సమక్షంలో పలుమార్లు చర్చలు జరిగాయని తెలిపారు. వాటి ఫలితంగా అనేక డిమాండ్లపై సానుకూల నిర్ణయాలు సాధించామని పేర్కొన్నారు. సమ్మె నోటీసు ఇవ్వకపోతే ఈ స్థాయిలో చర్చలు, ఒప్పందం సాధ్యమయ్యేవి కావన్నారు.సింగరేణికి పెండింగ్‌లో ఉన్న తాడిచెర్ల2, మణుగూరు ఓసీపీ2 డీప్‌సైడ్ బ్లాకులను ఏఐటీయూసీ పోరాటంతోనే సాధించుకున్నామని నేతలు తెలిపారు. సింగరేణిలో 11 ఏళ్ల గుర్తింపు సంఘంగా ఉన్న టీబీజీకేఎస్ ఒక్క అగ్రిమెంట్ కూడా చేయలేదని విమర్శించారు. ఏఐటీయూసీ రెండేళ్లలోపే ఒప్పందం చేసుకుని కార్మిక హక్కులు సాధిస్తుంటే కొందరు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు.కార్యక్రమాల్లో ఏఐటీయూసీ ఆర్జీ1 బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను, నాయకులు మాదన మహేష్, సంకె ఆశోక్, బోగ సతీష్‌బాబు, పెర్క మహేందర్, కలవేణి రాజేశ్, గుర్రం ప్రభుదాస్, చంద తిరుపతి తదితరులు పాల్గొన్నారు.కావాలంటే దీనిని మరింత పదునైన కార్మిక సంఘాల రాజకీయ కోణంలో 8-10 లైన్ల ఫ్రంట్‌పేజ్ వార్తగా కూడా మార్చగలను.

వివాద స్థలంలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి : అడప సంతోష్‌కుమార్

అక్రమ నిర్మాణాలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు



పెద్దపల్లి, ప్రభాతవార్త: కోర్టు వివాద స్థలంలో అక్రమ నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని అడప సంతోష్‌కుమార్ కోరారు. పెద్దపల్లి పట్టణంలోని సుభాష్‌నగర్‌లో కోర్టు పరిధిలో నడుస్తున్న భూవివాద భూమిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని పేర్కొంటూ స్థానికుడు అడప సంతోష్‌కుమార్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మున్సిపాలిటీ నుంచి హెచ్చరికలు, నోటీసులు జారీ అయినప్పటికీ నిర్మాణదారులు బరితెగించి పనులు సాగిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఈ సందర్భంగా అడప సంతోష్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ, పట్టణంలోని గాంధీ బొమ్మ వెనుక ఉన్న 425 గజాల బ్యాంకు వేలం స్థలానికి అదనంగా మరో 115 గజాలు కబ్జా చేసి పడాల నరేష్‌గౌడ్, పడాల శంకరయ్యలు అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని వెల్లడించారు. న్యాయస్థానంలో వివాదం నడుస్తున్నా, ఇంజక్షన్ ఆర్డర్లు అమల్లో ఉన్నా నిబంధనలను తుంగలో తొక్కి పనులు ముమ్మరం చేశారని విమర్శించారు. అసలు పత్రాలకు వ్యతిరేకంగా నిర్మాణాలను ఇష్టానుసారంగా విస్తరిస్తున్నారని, ప్రశ్నిస్తే రౌడీ మూకలతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారానికి సంబంధించిన అన్ని ఆధారాలను, కోర్టు ఉత్తర్వులను కలెక్టర్‌కు అందజేసి నట్లు చెప్పారు. స్థానిక పోలీసులు మరియు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ పరిస్థితి తలెత్తిందని, అందుకే నేరుగా జిల్లా కలెక్టర్‌ను ఆశ్రయించానని తెలిపారు. అక్రమ కట్టడాలపై వెంటనే స్పందించి నిబంధనలకు విరుద్ధంగా వేసిన గోడను తొలగిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారని సంతోష్‌కుమార్ వెల్లడించారు. కోర్టు తీర్పు వచ్చే వరకు ఈ వివాదాస్పద స్థలంలో ఎలాంటి పనులు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రైతులు డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా పంట నమోదు తప్పకుండా చేయించుకోవాలి

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలంలోని రైతులు డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా పంట నమోదు తప్పకుండా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి టి.ప్రత్యూష ఒక ప్రకటన లో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం సూచించినటువంటి ఏడు సన్న రకాలు బోనస్ పొందాలంటే రైతులు తప్పకుండా విధిగా వారి యొక్క వివరాలను విత్తనాలు కొనుగోలు చేసినటువంటి డీలర్ వద్ద తప్పకుండా నమోదు చేసుకోవాలని సూచించారు.ప్రస్తుతం డిజిటల్ క్రాప్ సర్వే ప్రతి రెవెన్యూ గ్రామంలో వాలంటీర్స్ ద్వారా ప్రతి సర్వే నంబరు ను పంటల వారిగా పంట రకం విస్తీర్ణం నమోదు చేయడం జరుగుతుందని కావున రైతులు పంట సర్వే నందు మీ యొక్క పంటలను ఖచ్చితంగా నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.ఇందులో రకాల సాగు విస్తీర్ణం తెలియజేసి నమోదు చేసుకోవాలని ప్రతి రైతు దీన్ని పాటించాలని సూచించారు.లేనిపో ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలకు 500/ రూపాయల బొప్పున ఇచ్చే బోనస్ వర్తించదు.కావున రైతులు మర్చిపోకుండా వరి ఏ రకం సాగు చేశారో తప్పక వాలంటీర్లలకు తెలిపి నమోదు చేయించుకోగలరు. వాలంటీర్లకు వివరాలు సరిగా చెప్పకుండా వుంటే వరి ధాన్యం అమ్ముకునేటప్పుడు బోనస్ డబ్బులు కోల్పోతారని అట్లాగే పత్తి పంట,మొక్కజొన్న పంట సాగు వివరాలు కూడా కరెక్ట్ గా నమోదు చేయించుకోవాలి లేకపోతే అమ్ముకునేటప్పుడు ఇబ్బందులు పడతారని తెలియచేశారు.

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

ఓదెల,ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ఓదెల మండలంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 420 హామీల అమలుపై అధికారులకు వినతిపత్రం అందజేశారు అనంతరం మండల కేంద్రంలో సీఎం దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నం చాకచక్యంగా విఫలం చేసిన పోలీసులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన నాయకులు ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, వాటి అమలును విస్మరించిందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకుందని ఆరోపించారు. మహిళలు, రైతులు, యువత, విద్యార్థులు, వృద్ధులు, దివ్యాంగులు, ఉద్యోగులు, నిరుద్యోగులు సహా అన్ని వర్గాల హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరు గ్యారంటీలతో పాటు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన అన్ని హామీలను స్పష్టమైన కాలపరిమితితో అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ



అధ్యక్షులు ఐరెడ్డి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు ఆళ్ల రాజిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచులు ఎంపిటిసిలు నాయకులు కర్క మల్లారెడ్డి, రౌతు జలపతి, పోలోజు రమేష్,బోడకుంట నరేష్, చింతం వెంకటస్వామి, బుచ్చిరెడ్డి, గొర్ల కుమార్, బండారి ఐలయ్య, గడ్డం శ్యామ్, కుమార్, రవి, శ్రావణ్ కుమార్, వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

మల్లన్న ఆలయంలో సామూహిక లక్ష బిల్వార్షణ.

ఓదెల,ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లాలోని అతి పెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో శ్రావణమాసం చివరి సోమవారం రోజున లోక కళ్యాణర్థం కోసం సామూహిక లక్ష బిల్వార్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఉదయం గణపతి పూజ రుద్రాభిషేకం కుంకుమార్చనల తో ప్రధాన అర్చకులు డి వీరభద్రయ్య వారి అర్చక బృందం తో పూజ కార్యక్రమాలు నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయినారు అనంతరం భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు





ఎస్‌జీఎఫ్ పోటీల్లో ఐపీఎస్ విద్యార్థుల ప్రతిభ...

కబడ్డీ, వాలీబాల్‌లో ప్రథమ బహుమతులు

విద్యార్థులను అభినందించిన పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ

సుల్తానాబాద్, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాల (ఐపీఎస్)లో మూడు రోజులపాటు నిర్వహించిన మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీల్లో ఆ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మండల ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో పలు విభాగాల్లో బహుమతులు సాధించారు. కబడ్డీ అండర్-17 బాలికల విభాగంలో ఐపీఎస్ జట్టు ప్రథమ బహుమతి సాధించింది. వాలీబాల్ అండర్-17 బాలుర విభాగంలోనూ ప్రథమ స్థానంలో నిలిచింది. ఖోఖో అండర్-14 బాలికల విభాగంలో ద్వితీయ బహుమతి, వాలీబాల్ అండర్-17 బాలికల విభాగంలో ద్వితీయ బహుమతి సాధించారు. అథ్లెటిక్స్‌లో షాట్‌పుట్ అండర్-14, అండర్-17 బాలికల విభాగాల్లో ప్రథమ బహుమతులు సాధించగా, అండర్-14 బాలుర విభాగంలో తృతీయ బహుమతి దక్కింది. వివిధ క్రీడాంశాల్లో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపాల్ కృష్ణప్రియ అభినందించారు. చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి పెంచుకుని నిరంతరం సాధన చేయాలని వారు విద్యార్థులకు సూచించారు. క్రీడల్లో ప్రతిభను మెరుగుపరుచుకుని జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయానికి కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల మేనేజర్ శివ, వైస్ ప్రిన్సిపాల్ సునీత వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, సతీష్, జ్యోతి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపన

జూలపల్లి,ప్రభాతవార్త: జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో సోమవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.విగ్రహ దాత ఎర్రం సంతోష్, బీజేపీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రజాప్రతి నిధులు, ప్రముఖులు, ఛత్రపతి శివాజీ యువసేన సభ్యులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ సామాజిక సమరసత కన్వీనర్ అప్పల ప్రసాద్,యోగేష్ ప్రభుజీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూజలు నిర్వహించి ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఆవుల శ్రీనివాస్,జూలపల్లి గ్రామ ఉప సర్పంచ్ కొప్పుల మహేష్,అబ్బాపూర్ సర్పంచ్ దండే వెంకటేశ్వర్లు,తేలుకుంట ఉప సర్పంచ్ దావు సంపత్ రెడ్డి,వార్డు సభ్యురాలు బండారి వసంత,మాజీ ఉప సర్పంచ్ కొత్త మల్లేశ్, కామరాజు,కుంట రాజేశ్వర్ రెడ్డి,అమరగాని ప్రదీప్,కంకణాల జ్యోతిబస్, చిలుక ఆనంద్,జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు. ఛత్రపతి శివాజీ యువసేన సభ్యులు,గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.గ్రామంలో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.



ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

మల్యాల, ప్రభాతవార్త: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మల్యాల మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులైన శ్యాంసుందర్, బాబా లక్ష్మి, బాబు, దామోదర్, సరోజన, నాగమణి ,సాజిద్ హుస్సేన్, శ్రీనివాస్ ,వినోద్ లను సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు, కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంఈఓ జయసింహారావు, హెడ్మాస్టర్లు అనుపమ, శాంతిరాజ్, శ్రీనివాస్ పాల్గొన్నారు,



420 హామీలు.. 6 గ్యారెంటీలు అమలు చేయాల్సిందే

మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి

మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసుల అనుచిత ప్రవర్తనను ఖండిస్తూ బీఆర్ఎస్ ధర్నా

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని మెట్‌పల్లి మాజీ ఎంపీపీ మారుసాయిరెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మెట్‌పల్లి పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించి, అనంతరం రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ)కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మారుసాయిరెడ్డి మాట్లాడుతూ రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, నిరుద్యోగులు, పేదలు, వృద్ధులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ఈ ధర్నాలు బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారుబీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై పోలీసుల అనుచిత ప్రవర్తన పట్ల ధర్నా హైదరాబాద్‌లో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డి పట్ల పోలీసులు అనుచితంగా ప్రవర్తించిన తీరును నిరసిస్తూ సోమవారం బీఆర్ఎస్ నాయకులు పట్టణంలోని పాత బస్టాండ్ జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పోలీసుల అనుచిత ప్రవర్తన పట్ల తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై



పోరాడుతున్న మహిళా ప్రజాప్రతినిధుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు సరికాదని, ఇలాంటి చర్యలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర్ రావు, ఆకుల ప్రవీణ్, మొరపు తేజ, పురుషోత్తం, జియా, విష్ణు, రాజా గౌడ్, తిరుపతిరెడ్డి, కొండ్లేపు శ్యామ్, సుధాకర్ గౌడ్, శ్రీనివాస్, ప్రణయ్, హరీష్, భీమనాథని సత్యం, హనుమాన్లు, నరేందర్ తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఇందిరానగర్‌లో మొక్కల పంపిణీ



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : మెట్‌పల్లి మున్సిపల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ఇందిరానగర్ 3వ వార్డులో సోమవారం మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బర్ల సూరి, ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ బర్ల వంశీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని నిర్వాహకులు సూచించారు. కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ అధ్యక్షులు లంక శ్రీకాంత్, ఎర్ర మణిదీప్, తాండ్ర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏబీసీ సెంటర్ తరలించి పార్కు ఏర్పాటు చేయాలి

ప్రజావాణిలో ఆర్డీవోకు 7వ వార్డు సభ్యుల వినతి



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : మెట్‌పల్లి పట్టణంలోని 7వ వార్డు హనుమాన్‌నగర్‌లో కొనసాగుతున్న ఎనిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) సెంటర్‌ను తొలగించి, ఆ ప్రాంతంలో పార్కు ఏర్పాటు చేయాలని వార్డు సభ్యులు కోరారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఏడవ వార్డు కౌన్సిలర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులందరూ కలిసి ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. వార్డు సభ్యుల కోరిక మేరకు డీఆర్‌సీ, ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను అక్కడి నుంచి తరలించి, ప్రజలకు ఉపయోగపడే విధంగా పార్కు ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఏబీసీ సెంటర్ ఉన్న ప్రాంతంలో పార్కు ఏర్పాటు చేస్తే పిల్లలు, వృద్ధులు, స్థానిక ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ఈ విషయాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని వార్డు సభ్యులు కోరారు.

లారీలు, డీసీఎంలపై చర్యలు తీసుకోవాలి



మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త : ఓవర్‌లోడ్‌తో ప్రయాణిస్తున్న లారీలు, డీసీఎంలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మెట్‌పల్లి లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు సోమవారం జగిత్యాల జిల్లా డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్‌కు దరఖాస్తు సమర్పించారు. ఓవర్‌లోడ్ వాహనాల కారణంగా రహదారులపై ప్రమాదాల ముప్పుతో పాటు వాహనాల నిర్వహణలో ఇబ్బందులు, రవాణా రంగంపై ప్రతికూల ప్రభావం పడుతోందని అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఓవర్‌లోడ్‌తో రవాణా చేస్తున్న వాహనాలను తనిఖీ చేసి, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు బొమ్మెల శివ, షేక్ సాజిద్, మాటేరి రంజిత్, స్వామి, మల్లేష్, శ్రీనివాస్, సైఫుద్దీన్, రాము, సంజయ్, అశోక్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవోకు వృద్ధురాలి ఫిర్యాదు



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : మెట్ పల్లి మున్సిపల్ పరిధిలోని ఆరపేటకు చెందిన చౌటుపల్లి సత్తమ్మ తనను ఇద్దరు కుమారులు పట్టించుకోవడం లేదంటూ సోమవారం ప్రజావాణిలో మెట్ పల్లి ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. తన పేరుపై ఉన్న భూమిని కూడా కుమారులు తమ పేర్లపైకి మార్చుకున్నారని, డబ్బులు డిపాజిట్ చేసి పోషణ బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చి నెరవేర్చలేదని ఆమె ఆరోపించారు. తనను కుమారులు కొట్టారని కూడా ఆరోపించిన సత్తమ్మ, తనకు న్యాయం చేసి కుమారులు పోషణ బాధ్యత తీసుకునేలా చర్యలు తీసుకోవాలని మెట్ పల్లి ఆర్డీవోను వేడుకున్నారు.

సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దహనం



మల్లాపూర్, ప్రభాతవార్త: అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యేందుకు వచ్చిన బిఆర్ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేలపై పోలీసులు ప్రవర్తించిన తీరు సరైంది కాదని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు తోట శ్రీనివాస్ అన్నారు. అసెంబ్లీ గేటు ముందర మహిళా ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి సబిత ఇంద్రారెడ్డి లపై విచక్షణ కోల్పోయి అనుచితంగా ప్రవర్తించిన పోలీసుల తీరును బిఆర్ఎస్ పార్టీ ఖండిస్తుందని మండల కేంద్రంలోని భరతమాత కూడలి వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. మహిళలకు రక్షణ కల్పించాల్సిన హోంమంత్రి నేతృత్వంలోని పోలీసులు ఈ విధంగా ప్రవర్తించడంపై నిరసిస్తూ బాధ్యులైన హోం మంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అంతకుముందు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడిచినప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని కచ్చితంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి హామీలను నెరవేర్చాలని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీకాంత్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాలలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ గౌరు నగేష్, నాయకులు తోట రాజారెడ్డి, ముద్దం శరత్, జవహర్లాల్, తీట్ల రాజేష్, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు

ప్రజావాణిలో సర్పంచ్ పిర్యాదు

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త: మండలంలోని జగ్గాసాగర్ వరదకాలువపై వాగు మాటు కాలవకు మరమ్మతులు చేయాలని సర్పంచ్ పుల్ల సాయగౌడ్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ప్రజావాణి లో ఎంపిడివో మహేందర్ రెడ్డి కి సోమవారం పిర్యాదు చేసారు.ఈసందర్భంగా సర్పంచ్ సాయగౌడ్ మాట్లాడుతూ..జగ్గసాగర్ పెద్దచెరువుకు నీరు వచ్చే వాగు వరదకాలువ దగ్గర 2021సంవత్సరంలో భారీ వర్షాలకు మాటు కాలువ ప్రక్కన గండి పడి తెగిపోయి,చెరువులకు వచ్చే నీళ్లు వరద కాలువలో పోతున్నాయన్నారు.ఈవిషయమై అధికారులకు ఎన్నిసార్లు ప్రతి పాదనలు పంపిన మంజూరి కావడం లేదని,ప్రభుత్వం వెంటనే స్పందించి నిధులు మంజూరి చేసి మాటు కాలువ పునఃనిర్మాణం చేసి ప్రజలకు తాగు,సాగు నీరు సౌకర్యం కల్పించాలని కోరారు.

మెట్‌పల్లి వార్త



ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానము

మల్లాపూర్ ప్రభాతవార్త మల్లాపూర్ మండలంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన టీచర్ లకు సోమవారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రుద్ర రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసారు. వేముల శ్రీనివాస్,ప్రాథమిక పాఠశాల హెచ్ఎం (మొగిలిపేట),తోట లింగన్న,స్కూల్ అసిస్టెంట్ (మొగిలిపేట),బూరుగుపల్లి నర్సింగరావు, ప్రాథమిక పాఠశాల (రేగుంట),జెట్టి శ్రీలత ఎస్.ఓ (కేజీబీవీ)లను మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ బీ.సీ సంఘం మండల అధ్యక్షులు ఇల్లేందుల రమేష్, మండలపాత్రికేయులు ఈనాడు కృష్ణమాచారి, నమస్తే తెలంగాణ సంజీవ్, జరుపుల రమేష్, వంగ శేఖర్, ఉడుగుల గంగాధర్, శేఖర్, పెంబి మహేష్, వెంకటేష్, భా.జ.పా నాయకులు సత్య నారాయణ,ఎర్ర రాజు సామాజిక కార్యకర్త వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కరాటే ఛాంపియన్షిప్‌లో సత్తా చాటిన మెట్‌పల్లి విద్యార్థులు

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త: ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు కోల్ కత్తా లోని మద్యం గ్రామ్ స్కాట్ గార్డెన్ లో ఈనెల 5,6,తేదీలలో జరుగగా..తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లా మెట్పల్లి మండల కేంద్రానికి చెందిన 10 మంది విద్యార్థిని విద్యార్థులు ఈపోటీలలో సత్తా చాటినట్లు కరాటే మాస్టర్ లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోటీలలో 12 రాష్ట్రాల నుండి 1500 మందికి పైగా విద్యార్థులు పాల్గొనగా.. ఇందులో మెట్పల్లి అవినాష్ స్పోర్ట్స్ కరాటే అకాడమీ నుండి పదిమంది విద్యార్థులు పాల్గొనగా.. కటాస్ స్పారింగ్ విభాగం నుండి అండర్ 6 ఇయర్స్ విభాగంలో మల్కాపురం వీక్షిత్ ప్రథమ స్థానం బంగారు పతకం గెలుపొందగా,అండర్ 14 ఇయర్స్ లో మొహమ్మద్, శోభన్,అండర్ 12 ఇయర్స్ నల్ల హరి నందన్ రెడ్డి, అండర్



12 ఇయర్స్ దండిక వికాస్, అండర్ 14 ఇయర్స్ గర్ల్స్ విభాగంలో దివిటి సంధ్య ద్వితీయ స్థానం వెండి పతకాలు,అండర్ 10 ఇయర్స్ విభాగంలో వడ్నాల హన్సిని,చంద్రగిరి మణిచంద్ర,దమ్మె రితీష్, ప్రశాంతి తృతీయ స్థానంలో సాధించినట్లు పేర్కొన్నారు.గెలుపొందిన విద్యార్థుల విద్యార్థులకు టోర్నమెంట్ ఆర్గనైజర్ రాహుల్ సాహా, తెలంగాణ స్టేట్ రిప్రజెంటేటివ్ పసునూరి అవినాష్ మెడల్స్ ట్రోఫీలు, ప్రశంస పత్రాలు అందజేశారు. ఓవరాల్ గ్రాండ్ ఛాంపియన్ షిప్ కప్ తెలంగాణ టీం కైవసం చేసుకోవడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో మాస్టర్ జోగు శివాని,అవినాష్,తిమ్మని రోహిత్,తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి : కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : విద్యార్థులు మంచిగా చదివి ఉత్తమ పౌరులుగా ఎదగాలని, ఉన్నత స్థానాలకు చేరాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ కింద జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలకు మొత్తం 150 మంచాలు, బెడ్స్ ఇవ్వగా, సిరిసిల్లలోని కేజీబీవీ విద్యాల యంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అన్ని విద్యాలయాల్లో వసతులు, భోజనం పరిశీలించేందుకు టాస్క్ ఫోర్స్ టీంలు ఏర్పాటు చేశామని తెలిపారు. కస్తూర్బాగాంధీ విద్యాభివృద్ధికి ఎన్ని సేవలు అందించారని కొనియాడారు.ప్రతి విద్యార్థి సామాజిక బాధ్యతగా ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్ వాడవద్దని సూచించారు. విలువలు ఉన్న విద్యార్థిగా



ఎదగాలని తెలిపారు. ఏదైనా ఉద్యోగం, స్వయం ఉపాధిలో స్థిరపడాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మొండయ్య, జీ సీడీఓ పద్మజ, లీడ్ బ్యాంక్ మేనేజర్ కే రాజీవ్ కుమార్, బ్యాంక్ చీఫ్ మేనేజర్ వినోద్ కుమార్ తదితరులు ఉన్నారు.

మానేరు వంతెన పై సీఎం రేవంత్ దిష్టిబొమ్మ దగ్ధం..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త : తంగళ్ళపల్లి సిరిసిల్ల మానేరు వంతెన పై మండల టిఆర్ఎస్ నాయకులు బైఠాయించి ధర్నా నిర్వహించారు.అసెంబ్లీలో ఎమ్మెల్యేలు,బిఆర్ఎస్ నేతల పై దాడిని ఖండిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న మాట్లాడుతూ కాంగ్రెస్ అరాచక పాలన సాగిస్తుంది అని అన్నారు.కేటీఆర్ తో పాటు పలువురు నేతలకు గాయాలయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు.అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.అంతకుముందు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్య పాలన పై నిరసన వ్యక్తం చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న,ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్,ఫ్యాక్స్ వైస్ ఛైర్మన్ రమణారెడ్డి,మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య,మాజీ ఎంపీపీ పడగల మానస రాజు,ఉప సర్పంచ్ ఆసాని శ్రీకాంత్ రెడ్డి,మాజీ సర్పంచులు మాట్ల మధు, వేణుగోపాలరావు,శివ జ్యోతి,మండల నాయకులు మదన్ రెడ్డి,నవీన్ రావు,



కురుమ రాజయ్య, జవహర్ రెడ్డి,అల్వాల సాయిరాం,మోతే మహేష్,బండి జగన్, కడారి నవీన్ రెడ్డి,శాగ దేవేందర్,జీవన్,అమర్ రావు, శ్రీకాంత్ రావు,ముత్యం రెడ్డి, నరేష్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :సమస్యల పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి లో ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ 190 దరఖాస్తులు స్వీకరించారు. అధికారులు ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సిరిసిల్ల ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 06 దరఖాస్తులు ఆయా శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే వేములవాడ ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో 04 దరఖాస్తులు ఆయా శాఖల అధికారులకు అందజేసి పరిష్కరించాలని ఆదేశించారు. మండలాల్లో స్వీకరరాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని మండలాల్లోని ఎంపీడీఓ కార్యాలయాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 01 గంట వరకు ప్రజావాణి ఎంపీడీఓలు నిర్వహించి.. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మండలాల వారీగా దరఖాస్తులు వివరాలు..బోయినపల్లి ఎంపీడీఓ కార్యాలయానికి 24, చందుర్తి మండలం 02, ఇల్లంతకుంట మండలం 09, గంభీరావుపేట మండలం 08, కోనరావుపేట మండలం 05, ముస్తాబాద్ 12, రుద్రంగి మండలం 0, తంగళ్లపల్లి మండలం 32, వీర్నపల్లి మండలం 09, వేములవాడ అర్బన్ మండలం 02, వేములవాడ రూరల్ మండలం 11, ఎల్లారెడ్డిపేట ఎంపీడీఓ



కార్యాలయానికి 12 చొప్పున వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాలు, ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలు, ఎంపీడీఓ కార్యాలయాల్లో ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అన్ని చోట్ల అప్లికేషన్లు ఆన్లైన్ చేస్తారని పేర్కొన్నారు. ఈ ఐడీఓసీ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాలంటూ
గులాబీ దళం కదం తొక్కింది!

కాంగ్రెస్ వైఫల్యాలపై రాజన్న సిరిసిల్లలో భగ్గుమన్న బీఆర్ఎస్

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి యత్నం..

పోలీసులతో తీవ్ర తోపులా ప్రజావాణిలో అర్హులతో కలిసి వినతిపత్రం అందజేత

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త: ఎన్నికల వేళ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను తక్షణమే అమలు చేయాలంటూ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు కదం తొక్కాయి. బీఆర్ఎస్, విద్యార్థి విభాగం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద చేపట్టిన ధర్నా ఉద్రిక్తతకు దారితీసింది. సర్కారు వైఫల్యాలను నిరసిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసేందుకు నాయకులు యత్నించగా పోలీసులు



అడ్డుకోవడంతో తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే హామీలన్నీ నెరవేరుస్తామని ప్రగల్భాలు పలికిన పాలకులు, వెయ్యి రోజుల పాలన దాటినా గ్యారంటీలను అటకెక్కించారని మండిపడ్డారు. రైతులు, చేనేత, ఆటో కార్మికులు మొదలుకొని మహిళలు, విద్యార్థులు, వృద్ధులు, దివ్యాంగుల వరకు అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేసిందని ధ్వజమెత్తారు. పెంచిన పింఛన్ల ఊసెత్తరేం? మహిళలకు ఇస్తామన్న స్కూటీలు, నెలకు రూ.2,500 సాయం ఏమైంది? కల్యాణలక్ష్మితో పాటు ఇస్తామన్న తులం బంగారం ఎప్పుడిస్తారు?అంటూ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు.తీవ్ర ఉద్రిక్తత..చెల్లాచెదురైన శ్రేణులు నిరసన తీవ్రత

సిరిసిల్ల వార్త





పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం.

కాంగ్రెస్ నేతలు లక్ష్మణ్ గౌడ్,రాజేశ్వర రావ్..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త : తంగళ్ళపల్లి మండలం కస్బే కట్కూర్ గ్రామంలో బిజీగా బాలవ్వ 23000,కత్రోజు రాధిక 60000 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నేతలు పొన్నం లక్ష్మణ్ గౌడ్,జూపల్లి రాజేశ్వరరావు లు లబ్ధిదారులకు సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా ఆపత్కాలంలో వైద్య ఖర్చుల కోసం అండగా ఉండాలని ప్రభుత్వం ద్వారా సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సాయం అందించడం జరిగిందని వారు పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు కి కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మునిగల రాజు లకు లబ్ధిదారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పొన్నం లక్ష్మణ్ గౌడ్,జూపెల్లి రాజేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సాయి కుమార్ గౌడ్,పొన్నం వెంకటేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా
గ్రీవెన్స్ డే జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే లో జిల్లా ఎస్పీ మహేష్ బి గితే 33 ఫిర్యాదులను సేకరించారు . వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 33 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు.





పెరిగి సీఎం దిష్టిబొమ్మను దహనం చేసేందుకు యత్నించడంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. దిష్టిబొమ్మను లాక్కునే క్రమంలో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి అంబేద్కర్ చౌరస్తాలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టారు. పార్టీ శ్రేణులు సీఎం దిష్టిబొమ్మ దహనానికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రజావాణిలో అర్హులతో కలిసి అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ సర్కారు స్పష్టమైన ప్రకటన చేయకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి..

పెట్రోల్ బంక్ పేరిట సర్వే నెంబర్ 138 లో రూ.100 కోట్ల ఆస్తి ఆక్రమణ..

10 నెలలు గడుస్తున్న చర్యలు తీసుకోవడం లేదు..

నూతన పెట్రోల్ బంక్ పేరుతో మరో రూ 100 కోట్ల ఆస్తి ధారాదత్తం..

పాత బస్ స్టాండ్ వద్ద పోలీసుల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాలి..

చెరువుల కబ్జా దారుల పై చర్యలు తీసుకోవాలి..

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అరెస్టుకు నిరసనగా కలెక్టరేట్ మెరుపు ధర్నా..





జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: కాంగ్రెస్ పార్టీ నేతలు ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలు వైఫల్యాలపై బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జగిత్యాల నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి ఛైర్పర్సన్ దావా వసంత సురేష్, బీ ఆర్ ఎస్ నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచులతో కలిసి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణిలో విజ్ఞాపన పత్రం అందజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ హామీల వైఫల్యాల పై అసెంబ్లీ కి నల్ల డ్రెస్ వేసుకుని వెళ్లిన బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యేలను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ.. కలెక్టరేట్ లో బీ ఆర్ ఎస్ నాయకులు మెరుపు సమ్మె చేశారు.తక్షణమే ఎమ్మెల్యేలను విడుదల చేయాలని, అసెంబ్లీకి అనుమతించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డికి రెడ్డికి వ్యతిరేకముగా నినాదాలు చేశారు.మాజీ మంత్రివర్యులు, బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ఆలోచన మేరకు కేటీఆర్ దిశ నిర్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వ హామీల అమలు వైఫల్యాల పై ఐదు రోజులుగా నిరసన కార్యక్రమాలు చేపట్టామని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని కోరుతూ ప్రజావాణి లో వినతిపత్రం సమర్పించామన్నారు.మహాలక్ష్మి స్కీమ్ 2500, వృద్ధులకు 4000, బీడీ కార్మికులకు పెన్షన్ ఇస్తామని, అమలు చేయలేదు. ఆరు గ్యారంటీల్లో ఏ ఒక్కటి పూర్తి స్థాయిలో అమలు చేయలేదన్నారు.రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న వివక్ష జగిత్యాలలో కూడా జరుగుతుంది.తహసీల్ ఆఫీసు పెట్రోల్ బంక్ ఏర్పాటు కు ఐ ఓ సి, బీ పి సి ఎస్, హెచ్ పి సి ఎల్ ఉండగా, కలెక్టర్ చేతి లో అధికారంలో ఉంది అని ఏకపక్షంగా టెండర్ పిలవకుండా ఐ ఓ సి కి సుమారు 100 కోట్ల ఆస్తి దారాదత్తం చేశారు. కొత్త బస్ స్టాండ్లో పెట్రోల్ బంక్ పేరిట రూ.100 కోట్ల విలువైన ఆస్తి ఆక్రమణకు గురి అయింది.పాత బస్ స్టాండ్ వద్ద పెట్రోల్ బంక్ ఏర్పాటు కోసం పోలీసులు టెండర్లు పిలిచి మూడేళ్లు గడిచిన తర్వాత కలెక్టర్ మరోచోట పెట్రోల్ బంక్ ఏర్పాటు కు అనుమతి ఇవ్వడం ఏమిటి అన్నారు చల్గల్ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే సైతం ప్రతిపాదించిన స్థలాన్ని పక్కన పెట్టి మరో చోట ఏర్పాటు చేసి వివక్ష చూపుతున్నారు.అభివృద్ధి కోసం పార్టీ మారిన చెప్పుకునే ఎమ్మెల్యేకు కోట్లాది విలువైన గుట్టల అక్రమ తవ్వకాలు కనపడడడం లేదా..అని నిలదీశారు.తాటిపల్లి గుట్టలు తవ్వడానికేనా ఎమ్మెల్యే పార్టీ మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలులో పూర్తిగా విఫలమైంది.ప్రజలకు పాలన మరింత చేరువ చేయాలని కేసీఆర్ నూతన జిల్లాలు ఏర్పాటు చేసి కలెక్టర్ భవనాలు నిర్మాణం చేపట్టారు. జాబ్ గ్యారంటీ హమీ జాబ్ లెస్ క్యాలెండర్ గా మారింది. జిల్లాల్లో గుట్టలు, సహజ వనరులు కనుమరుగు అవుతున్నాయి..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.



ప్రభుత్వం వ్యవహరించిన తీరుకు నిరసనగా బి.ఆర్.యస్ శ్రేణులు ధర్నా

రాయికల్ ప్రభాతవార్త: అసెంబ్లీ సమావేశాలకు వెళ్తున్నా బి.ఆర్.యస్ పార్టీ ఎమ్మెల్యే లను మరియు ఏం ఎల్ సి లను అక్రమంగా అరెస్టు నిరసిస్తూ రాయికల్ మండల మరియు పట్టణ బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో రాయికల్ మండల కేంద్రంలో బి.ఆర్.యస్ శ్రేణులు రోడ్డుపై బైటయించి ధర్నా చేపట్టడం జరిగింది. దాంతో పోలీసులు అక్కడకు చేరుకోని బి. ఆర్. యస్ నాయకులను ఆరెస్టు చేసారు. ఈ కార్యక్రమంలో మండల మరియు పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్ కుమార్, మండల పట్టణ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్, సర్పంచ్ గుమ్మడి సంతోష్, ఉప సర్పంచ్ సుధీర్ రెడ్డ,నాయకులు మహేశ్వర్ రావు, చింతలపెల్లి గంగారెడ్డి, జకిలేటి హరిష్ రావు, కన్నక మహేందర్, రాజేందర్ గౌడ్, రమాపతిరావు,మండ రమేష్, ఎనుగంటి రవి, రాజేశ్వర్ రావు, కోలరాజు, మరియు బి.ఆర్.యస్ శ్రేణులు పాల్గొన్నారు.



డాక్టర్ అమరేశ్వర్ మాతృమూర్తికి కల్వకుంట్ల విద్యాసాగర్ రావు నివాళి

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త : మీనాక్షి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అమరేశ్వర్ మాతృమూర్తి ఇటీవల మృతి చెందగా, సోమవారం జగిత్యాలలోని వారి స్వగృహానికి జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ అమరేశ్వర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నత్తి రాజు కుమార్, బీఆర్ఎస్వి నియోజకవర్గ సీనియర్ నాయకులు ఒజ్జెల శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన విఫలం

జగిత్యాల,అర్బన్ ప్రభాతవార్త: జగిత్యాల అర్బన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ నాయకులు తీవ్ర స్థాయిలో నిరసన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినప్పటికీ, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టడానికి ఆరు గ్యారెంటీలతో పాటు మొత్తం 420 హామీలను గుప్పించి,నేడు వాటి అమలులో కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. ఈ మేరకు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎంపీడీవోకి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పాక్స్ చైర్మన్ మహిపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ అర్బన్ మండల అధ్యక్షుడు తుమ్మ గంగాధర్, నాయకులు దావ సురేష్,సర్పంచ్‌లు శీలం సురేందర్,మల్లా రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీరాముల గంగాధర్,మాజీ సర్పంచ్‌లు లక్ష్మణ్ రావు, సాగర్ రావు, సన్నిత్ రావు,మోహన్ పాల్గొన్నారు.



జగిత్యాల వార్త



తాళ్ల ధర్మారం భగీరథ ట్యాంక్ గురించి

ఫిర్యాదు... సానుకూలంగా స్పందించిన అధికారుల...

బీర్ పూర్ ప్రభాత వార్త : జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తాళ్ల ధర్మారం గ్రామంలోని మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ సమస్యలపై బిఆర్ఎస్ యూత్ సీనియర్ నాయకులు ఏనుగు మల్లా రెడ్డి చేపట్టిన కృషి ఫలించింది. గ్రామంలోని ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆయన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు ఫిర్యాదు చేశారు. గత మూడు సంవత్సరాలుగా మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌కు నిచ్చెన లేకపోవడంతో పాటు, బ్లీచింగ్ పౌడర్ వేయడం కానీ, నీటిని క్లోరినేషన్ చేయడం కానీ జరగడం లేదని మల్లా రెడ్డి ప్రజావాణిలో అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ట్యాంక్ ఎక్కడానికి నిచ్చెన లేకపోవడంతో శుభ్రపరిచే ప్రక్రియ నిలిచిపోయి, ప్రజలు కలుషిత నీటిని తాగాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.యూత్ నాయకుడి ఫిర్యాదుపై స్పందించిన మండల నోడల్ ఆఫీసర్, సమస్య తీవ్రతను గుర్తించి రాబోయే 15 రోజుల్లో వాటర్ ట్యాంక్‌కు నిచ్చెన ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు.

హామీలను వెంటనే అమలు చేయాలి

రాయికల్ ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన వైఫల్యంపై, ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలులు, 420 హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాయికల్ మండల మరియు పట్టణ బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో



రాయికల్ ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి లో వినతి పత్రాలు సమర్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్ కుమార్, మండల పట్టణ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, మండల పట్టణ ప్రధాన కార్యదర్శులు రత్నాకర్ రావు, మహేష్ గౌడ్, సర్పంచ్ గుమ్మడి సంతోష్, ఉప సర్పంచ్ సుధీర్ రెడ్డ,నాయకులు మహేశ్వర్ రావు, చింతలపెల్లి గంగారెడ్డి, జకిలేటి హరిష్‌రావు, కన్నక మహేందర్, రాజేందర్ గౌడ్,రాజేంధర్ రెడ్డి, జగతిరెడ్డి మరియు బి.ఆర్.యస్ శ్రేణులు పాల్గొన్నారు.

వేధింపుల కేసులో నిందితుడి అరెస్ట్,రిమాండ్

జగిత్యాల,అర్బన్ ప్రభాతవార్త: జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిని వేధింపులకు గురిచేస్తున్న మరో ఉపాధ్యాయుడిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్లాపూర్ మండలం కొత్త దామరాజ్‌పల్లి జెడ్పీహెచ్ ఎస్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న గుడ్ల విజయ స్థానిక జగిత్యాలలో నివాసముంటోంది.అదే మండలంలోని భూపతిపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఆగుళ్ల సత్యనారాయణ, కరీంనగర్ జిల్లా తీగలగుట్టపల్లికి చెందిన వ్యక్తి,గత కొంతకాలంగా ఆమెను వెంబడిస్తూ అసభ్యకరంగా సైగలు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడు.ఈ విషయమై గమనించిన పోలీసులు గతంలోనూ అతనిపై జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు నమోదు చేయగా,అతను విధుల నుంచి సస్పెండ్ కూడా అయ్యాడు.అయినప్పటికీ అతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోవడంతో, తాజాగా బాధితురాలి ఫోన్‌కు అసభ్యకర మెసేజ్‌లు పంపిస్తూ పెళ్లి చేసుకోవాలని వేధింపులకు పాల్పడ్డాడు.దీనిపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టౌన్ ఎస్సై కె. కుమారస్వామి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.నిందితుడిని సోమవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పట్టణ ఇన్స్‌స్పెక్టర్ పి. కరుణాకర్ తెలిపారు.

కేటీఆర్ అరెస్టుతో బీఆర్ఎస్ ఆందోళన.

వేములవాడ ప్రభాతవార్త: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యేలను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ వేములవాడ పట్టణ బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ చౌక్‌లో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ప్రజా సమస్యలపై వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.22తి భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, అర్హులైన రైతుల భూములను 22తి జాబితా నుంచి తొలగించి న్యాయం చేయాలని నాయకులు కోరారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించేందుకు వెళ్తున్న ప్రతిపక్ష నాయకులను అడ్డుకోవడం, అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. ఈ



కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ ఏనుగు తిరుపతి రెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమలు చేసింది గోరంత. బాకీ పడింది కొండంత..

బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు..

v¡ ƒ ˙ »¢ˆ¤‰h fl»¤ˆ« ¡

కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీల్లో అమలు చేసింది గోరంత.. చేయాల్సింది కొండంత... ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా సబ్బండ వర్గాలను మోసం చేసిందిఅని టిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్షీ ¬ నరసింహారావు అన్నారుకోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ విఫల పాలనపై, నెరవేర్చని హామీలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు అనంతరం మండల నాయకులతో కలిసి స్థానిక ఎంపీడీవో, తహసీల్దార్లకువినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ నిరంకుశ పాలనకొట్టిడి సాధించుకున్న తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ అభివృద్ధిని విస్మరించి నిరంకుశ, నియంత పాలన సాగిస్తోందని మండిపడ్డారు రైతు భరోసా బాకీలు రైతు భరోసా కింద ఏడాదికి రూ.15 వేలు ఇస్తామని చెప్పి ఇప్పుడు రూ.12వేలు మాత్రమే ఇస్తున్నారని, ఇప్పటికే మూడు పంటల కాలాలకు సంబంధించిన నిధులను ఎగ్గొట్టారని విమర్శించారు.400 కోట్ల బకాయిలుగత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 1,30,954 మంది రైతులకు ప్రతి పంటకు రూ.131.04 కోట్లు



అందించామని, కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సార్లు ఎగ్గొట్టిన బకాయిలే దాదాపు రూ.400 కోట్లు ఉన్నాయని లెక్కలతోవివరించారు ప్రభుత్వానికి రైతులపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే, ముందుగా ఎగ్గొట్టిన ఆ రూ.400 కోట్ల రైతు బంధు నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయించాలని, లేదంటే రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుల గురించి మాట్లాడే ముందు ఆది శ్రీనివాస్ తన స్థాయి ఏంటోతెలుసుకోవాలని హెచ్చరించారు. రైతులు, మహిళలు, యువత, వెనుకబడిన వర్గాలను మోసం చేసిన ఈ ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి 6గ్యారెంటీలతో పాటు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని,లేనిపక్షంలో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలను సమీకరించిపోరాటాలను మరింత తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ రామ్మోహన్ రావు మాజీ జెడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి సర్పంచులు బొజ్జం మల్లేశం నాగరాజు వెంకటేష్ స్వామి దాస్ సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపత బిఆర్ స్ మండల అధ్యక్షులు మల్యాల దేవయ్య సింగల్ విండో ల ఉపాధ్యక్షులు భూమిరెడ్డి మహేష్ మాజీ ఎంపీపీ చంద్రయ్య టిఆర్ఎస్ మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్ పెన్నుల పంపిణీ



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయినిపల్లి మండలం గుండన్నపల్లి గ్రామంలో అమ్ముల సాయికుమార్ పుట్టినరోజు సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొప్పుల నగేష్ నంది మహేష్ నల్లాల మధు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ ఉన్నారు.

రేషన్ షాపుల్లో మోడీ ఫోటో పెట్టాలి..



ప్రభాతవార్త కొనరావుపేట

రేషన్ షాపుల్లో ప్రధాని మోడీ చిత్రపటం పెట్టాలి అని సోమవారంప్రజావాణిలో బిజెపి నేతలు వినత పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రం ఇస్తున్న ఉచిత బియ్యాన్ని పేదలకు అందిస్తున్నందున మోడీ ఫోటో పెట్టడం న్యాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పుకుంటున్న సంక్షేమ పథకాలలో కేంద్రం ఇస్తుందని కానీ ప్రభుత్వం రేషన్ కార్డులలో రేషన్ షాపులలో మోడీ ఫోటో పెట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు గొట్టే రామచంద్రం. జింక వెంకటి మోతుకు మోహన్ పాల్గొన్నారు

కాంగ్రెస్ హామీలు అమలు చేయాలి

:వేములవాడ రూరల్ తహసీల్దార్‌కు బిఆర్ఎస్ వినతిపత్రం

వేములవాడ రూరల్ ప్రభాత వాఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు మరియు 6 గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వేములవాడ రూరల్ మండలం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రూరల్ తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమం వేములవాడ రూరల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోస్కుల రవి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని రోజులవుతున్నా ప్రజలకు ఇచ్చిన ప్రధాన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైందని నాయకులు విమర్శించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం హన్మండ్లు, సర్పంచ్ షాదుల్లా, మాజీ సర్పంచులు జంకె శ్రీనివాస్ రెడ్డి, ఏస తిరుపతి, పండుగ తిరుపతి,



పెండ్యాల తిరుపతి, తంపుల సుమన్, కట్కం మల్లేశం, సెస్ డైరెక్టర్ ఆకుల దేవరాజం పాల్గొన్నారు.అలాగే గ్రామ శాఖ అధ్యక్షులు పెండ్యాల శంకర్, సామ లచ్చిరెడ్డిలతో పాటు నాయకులు చెరుకు రవీందర్ రెడ్డి, పసులు అంజిబాబు, బూర్ల స్వామి,గోపు మధు, వంగ పరశురాం, పండుగ రాజు, అరిగేల వెంకటేష్, తోకల రమేష్, రీక్కీ మరియు స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆదర్శ వెల్ఫేర్ యూత్ ఉదారత:

బొల్లారం బడి పిల్లలకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ

వేములవాడ రూరల్ ప్రభాతవార్త

:వేములవాడ రూరల్ మండలం బొల్లారంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు 'ఆదర్శ వెల్ఫేర్ యూత్' సభ్యుల ఆధ్వర్యంలో ఉచితంగా క్రీడా దుస్తులను (స్పోర్ట్స్ కిట్స్) అందజేశారు.ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ సండేసరి సౌజన్య మల్లికార్జున్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ: .. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం యూత్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఉచితంగా స్పోర్ట్స్ దుస్తులు అందించడం ఎంతో అభినందనీయం. .. యువత ఇలాంటి సామాజిక దృక్పథంతో ముందుకు రావడం గ్రామాభివృద్ధికి తోడ్పడుతుంది. .. పార్టీలకు అతీతంగా



బొల్లారం గ్రామాభివృద్ధే ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్నామని, సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు.పాఠశాలల్లో క్రీడా ప్రోత్సాహం అందించడం వల్ల విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ వెల్ఫేర్ యూత్ ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లెంకల సత్యనారాయణ రెడ్డి

బోయిన్ పల్లి ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో సరైన విధంగా ప్రజా సమస్యల పరిష్కరించడంలో తీవ్రంగా విపలమైందని బోయిన్ పల్లి మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు లెంకల సత్యనారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికల హామీలలో అనేక హామీలను ఇచ్చి ఇంతవరకు అమలు పరచలేదని ఇది ఎంతవరకు సమంజసమని ప్రజలకు చెప్పాలని అధికార పార్టీని దుయ్యబట్టారు. విద్యార్థుల యువత కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలం అయ్యిందని రానున్న రోజుల్లో ప్రభుత్వానికి ప్రజలే పెద్ద ఎత్తున గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరుని చేస్తా అని చెప్పి ఇంతవరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది అని తక్షణమే ఈ విషయం పై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

ప్రజాస్వామ్యబద్ధంగా చేస్తున్న బిఆర్ఎస్ ఎమ్మెల్యేల నిరసనను అడ్డుకోవడం దుర్మార్గంబి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక

¿ƒ u¤Æfl ß ¡ Lx v¡ ƒ ˙ »¢ˆ¤‰h ఎన్నికల ముందు 6 గ్యారెంటీలు, 13 డిక్లరేషన్లు, 420 హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, హామీల అమలుపై ప్రశ్నించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని బీఆర్ఎస్ బోయినపల్లి మండల అధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య తీవ్రంగా ఖండించారు.నల్ల చొక్కాలతో శాంతియుతంగా నిరసన తెలిపేందుకు అసెంబ్లీకి వెళ్తున్న కేటీఆర్, హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అరెస్టు చేయడం, మహిళా ఎమ్మెల్యేల పట్ల దురుసుగా వ్యవహరించడం ప్రభుత్వ అహంకారానికి నిదర్శనమని అన్నారు.ఈ అక్రమ అరెస్టులను నిరసిస్తూ బోయినపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు కూర్చొని కత్తెరపాక కొండయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఎన్ని అడ్డంకులు పెట్టినా ప్రజల పక్షాన మా పోరాటం ఆగదు. అరెస్టు చేసిన బీఆర్ఎస్ నాయకులను వెంటనే విడుదల చేయాలి. లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం అని కొండయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నేతలు కిషన్ రెడ్డి,నిమ్మ శ్రీనివాస్ రెడ్డి,కరుణాకర్,రమేష్,కన్నం సాగర్,చందు,లింగయ్య, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

దళిత స్పీకర్‌ను అవమానిస్తే సహించేది లేదు...!

ఎమ్మెల్సీ తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవాలి వొడితల ప్రణవ్



జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాత వార్త: శాసనసభ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తిని కించపరిచినందుకు బిఆర్ఎస్ పార్టీ బేషరతుగా బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం తన కార్యాలయం నుంచి ప్రణవ్ ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. దళిత ముఖ్యమంత్రి అని ప్రగల్భాలు పలికి పదేళ్లు అధికారం చలాయించిన బిఆర్ఎస్ నాయకులు.. నేడు ఒక దళిత బిడ్డ అత్యున్నతమైన స్పీకర్ స్థానంలో కూర్చోవడాన్ని చూసి ఓర్వలేకపోతు న్నారని ప్రణవ్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. దళిత వర్గానికి చెందిన స్పీకర్‌పై ఇలాంటి చవకబారు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని, ఇది ప్రజాస్వామ్యానికే చీకటి దినమని మండిపడ్డారు. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని దోచుకుని, ప్రజల కష్టాలను గాలికొది లేసిన బిఆర్ఎస్ నేతలు.. ప్రతిపక్షం లోకి వచ్చినా వారి అహంకారపు బుద్ధిని మార్చుకోలేదని ఎద్దేవా చేశారు. దళిత స్పీకర్‌ను అవమానించిన ఎమ్మెల్సీ తాతా మధును ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, ఆయనపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రణవ్ హెచ్చరించారు.

మట్టి వినాయక విగ్రహాలు వాడి పర్యావరణాన్ని పరిరక్షించండి..

భక్తితో పాటు ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి... ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్...



జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త; భక్తులు వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె కొనసాగర్ పిలుపునిచ్చారు. వినాయక విగ్రహాల తయారీలో పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ), రసాయన రంగులను ఉపయోగిం చకుండా పూర్తిగా సహజసిద్ధమైన మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని ఆయన కోరారు. వినాయక చవితి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో విగ్రహాల ను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, అయితే విగ్రహాల నిమజ్జనం అనంతరం చెరువులు, కుంటలు, నదులు కలుషితమవుతున్నాయని తెలిపారు. ముఖ్యం గా పీవోపీ విగ్రహాలు నీటిలో సులభంగా కరగకపోవడం, వాటికి వినియో గించే రసాయన రంగులు నీటిలో కలవడం వల్ల జలచరాలకు, పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉందన్నారు. మట్టి వినాయక విగ్రహాలు ప్రకృతికి అనుకూలమైనవని, నీటిలో సులభంగా కలిసిపోయి పర్యావరణానికి పెద్దగా హాని కలిగించవని గాదె కొనసాగర్ తెలిపారు. అందువల్ల ప్రతి కుటుంబం, ప్రతి వినాయక మండపం నిర్వాహకులు మట్టి విగ్రహాలనే ఎంపిక చేసుకోవాలని సూచించారు. భక్తి, సంప్రదాయంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ మట్టి వినాయక విగ్రహాలను వినియోగించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని కోరారు.ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను వినియోగించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



కమలాపూర్ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు టీకాలు పోషకాహారంపై అవగాహన

కమలాపూర్: ప్రభాత వార్త. కమలాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా 23 మంది విద్యార్థులకు హెచ్‌పీవీ టీకాలు, 42 మంది విద్యార్థులకు టీడీ, టీకాలు వేశారు. టీకాల ఆవశ్యకత, వాటి వల్ల కలిగే ప్రయోజనాలను వైద్యులు విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా జాతీయ పోషకాహార వారోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, సమతుల్య పోషకా హారం తీసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, ఆరోగ్యకర జీవనశైలి వంటి అంశాలపై విద్యార్థులకు తెలియజేశారు.ఈ సందర్భంగా కమలాపూర్ పీహెచ్‌సీ ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కృష్ణారావు పాఠశాలను సందర్శించి వ్యాక్సినేషన్ ప్రక్రియను పరిశీలించారు. రికార్డుల నిర్వహణ, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ అరుణ్ కుమార్, ప్రిన్సిపాల్ అనిత, హెచ్ఈఓ రవీందర్, హెల్త్ అసిస్టెంట్లు గోవర్ధన్, బాబు, రాము, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్సీపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు : దేవస్థానం చైర్మన్ రామారావు



ఇల్లందుకుంట, ప్రభాతవార్త: అసెంబ్లీ స్పీకర్ వంటి అత్యున్నత రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిపై ఓ ఎమ్మెల్సీ బూతులు తిడుతూ, అమర్యాదకరంగా మాట్లాడటాన్ని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు సోమవారం ఒక ప్రకటన లో తీవ్రంగా ఖండించారు. స్పీకర్‌ను కించపరిచేలా, అసభ్య పదజాలంతో మాట్లాడటం ప్రజాస్వామ్య వ్యవస్థకు, శాసనసభ గౌరవానికి అవమానకరం అని అన్నారు. రాజకీయ విభేదాలు ఉండవచ్చు.. విధానాలపై విమర్శలు చేయవచ్చు.. కానీ ఒక రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తిని వ్యక్తిగతంగా కించపరిచేలా మాట్లాడటం ఏ విధంగానూ సమర్థనీయం కాదన్నారు. దళితులు ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత స్థాయికి ఎదిగి, అత్యున్నత పదవులను అలంకరించి నప్పటికీ వారిపై వివక్ష, చిన్నచూపు, అవమానకరమైన వ్యవహారశైలి ఇంకా కొనసాగుతుండటం దురదృష్టకరమన్నారు. సదరు ఎమ్మెల్సీపై శాసనసభ నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే ఎమ్మెల్సీ తాత మధును ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రామారావు డిమాండ్ చేశారు.

దళిత స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించిన.. ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు..



జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: రాజ్యాంగబద్ధ పదవిని అవమానించడం ప్రజాస్వామ్య విలువ లకు విరుద్ధమని, దళిత సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర శాసనసభ స్పీకర్‌పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఎస్సీ సెల్ జమ్మికుంట టౌన్ ప్రెసిడెంట్ పాతకాల అనిల్ తీవ్రంగా ఖండించారు. రాజకీయ విమర్శలకు ఒక హద్దు ఉంటుందని, ప్రత్యర్థి పార్టీల విధానాల ను విమర్శించడం ప్రజాస్వామ్యంలో సహజమే కానీ, దళితుడైన స్పీకర్‌ను వ్యక్తిగతంగా అవమానించేలా మాట్లాడటం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. స్పీకర్ ఒక పార్టీకి చెందిన వ్యక్తి మాత్రమే కాదు.. ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా మాట్లాడాల్సిన బిఆర్ఎస్ నాయకులు వ్యక్తిగత వ్యాఖ్యలకు దిగడం సరైన రాజకీయ పద్ధతి కాదన్నారు. తక్షణమే బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని దళిత స్పీకర్‌కు క్షమాపణ చెప్పాలని, భవిష్యత్తులో ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు పునరావృతం కాకుండా బిఆర్ఎస్ నాయకత్వం తన పార్టీ నేతలకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీపై చర్యలు తీసుకోవాలి.. కాంగ్రెస్ నాయకులు రమేష్

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: ఒక దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు పై వెంటనే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి అని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ సోమవారం ఒక ప్రకటలో కోరారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా ఉన్నత పదవిలో ఉన్న స్పీకర్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలకు బిఆర్ఎస్ పార్టీ క్షమాపణ చెప్పి, వెంటనే మధుపై చర్యలు తీసుకోవాలని సుంకరి రమేష్ కోరారు. ప్రజాస్వామ్యానికి ఇదొక చీకటి దినమని, ప్రజల సమస్యలపై చర్చించాల్సిన వారు సభ వెలుపల ఇలా దుర్భాషలాడడం, పదేళ్లు రాష్ట్రాన్ని లూటీ చేసి, ప్రజల సమస్యలు పరిష్కరించకుండా, ప్రతిపక్షంలో కూడా అదే రీతిన వ్యవహరించడం బిఆర్ఎస్ పార్టీకే చెల్లిందని అన్నారు.

హుజూరాబాద్ వార్త

స్పీకర్‌కు ఎమ్మెల్సీ తాతా మధు బహిరంగ క్షమాపణ చెప్పాలి

బిఆర్ఎస్ నేతల వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత సందమల్ల నరేష్ ఫైర్



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రావు చేసిన అనుచిత వ్యాఖ్యలను హుజురా బాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకు లు సందమల్ల నరేష్ తీవ్రంగా ఖండించారు. దళిత వర్గానికి చెందిన నాయకుడు అత్యున్నత స్థానంలో ఉండటాన్ని ఓర్వలేకనే బిఆర్ఎస్ నేతలు ఇలాంటి చౌకబారు విమర్శలకు దిగుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవిలో ఉన్న వ్యక్తి పట్ల అహంకారంతో, బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం మధుసూదన్ రావు అపరిపక్వతకు నిదర్శనమన్నారు. ప్రతిపక్ష నాయకులు విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని, రాజ్యాంగ పదవుల్లో ఉన్న వ్యక్తులపై నోరు పారేసుకుంటే కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకోబోవని హెచ్చరించారు. తాతా మధు వెంటనే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, స్పీకర్‌కు బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు పునరావృతమైతే ప్రజల పక్షాన తగిన బుద్ధి చెబుతామని నరేష్ స్పష్టం చేశారు.

విజయం కంటే క్రీడా స్ఫూర్తే ముఖ్యం...

మార్కెట్ కమిటి చైర్మన్ దొంత సుధాకర్



సైదాపూర్, ప్రభాత వార్త:

విజయం కంటే క్రీడా స్ఫూర్తే ముఖ్యం... అని మార్కెట్ కమిటి చైర్మన్ దొంత సుధాకర్ పేర్కొన్నారు. సైదాపూర్ మండల కేంద్రంలోని వెన్కేపల్లి సైదాపూర్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడోత్సవాలు సోమవారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా క్రీడోత్సవాలను మార్కెట్ చైర్మన్ దొంత సుధాకర్ ప్రారంభించారు. అనంతరం సుధాకర్ మాట్లాడుతూ... క్రీడలు విద్యార్థులకు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని అన్నారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదల, జట్టుగా పనిచేసే లక్షణాలను క్రీడలు పెంపొందిస్తాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అన్నారు. మండల స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్ గుర్రం శ్రీనివాస్ గౌడ్, ఎంపీడీవో యాదగిరి, ఎంఈవో రవీంద్రచారీ, గ్రామ సర్పంచ్ మునిపాల సునీత రవి, పాఠశాల ప్రధానోపా ధ్యాయులు పెరుగు దేవేందర్ రెడ్డి, ఏఎస్ఐ సంపత్ రెడ్డి, రిటైర్డ్ వ్యాయా మ ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతిమ, కృష్ణవేణి, శిరీష, అపర్ణ, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డిపెద్దపల్లి ఐడీఓసీ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్లు



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా నోటీసుల జనరేషన్, నోటీసుల జారీ, నిర్వహించిన విచారణలు, డేటా నమోదు తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సోమవారం అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పెద్దపల్లి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీరాములు, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణశ్రీ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని జిల్లాల వారీగా సమీక్షించారు. ఇప్పటివరకు జనరేట్ చేసిన నోటీసులు, ఓటర్లకు జారీ చేసిన నోటీసులు, పూర్తయిన విచారణల వివరాలను పరిశీలించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎక్కడా జాప్యం లేకుండా నిర్దేశిత గడువులోగా ప్రతి దశను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మ్యాపింగ్ లేని ఓటర్లు, వివిధ రకాల అనామలీస్ గుర్తించిన ఓటర్లకు సంబంధించి నోటీసులు తప్పనిసరిగా జనరేట్ చేసి, సంబంధిత ఓటర్లకు జారీ చేయాలని ఆదేశించారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం తగిన సమయం కల్పించి విచారణ నిర్వహించాలని సూచించారు. నోటీసు జారీ చేసిన అనంతరం ఏడు రోజుల వ్యవధి ఉండేలా చూసి విచారణ నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. విచారణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించాలని, అర్హత కలిగిన ఓటర్ల హక్కులు పరిరక్షించబడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి దశలోనూ ఖచ్చితత్వం, పారదర్శకతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో ఆర్డీవో గంగయ్య, ఈ సెక్షన్ సూపర్డెంట్ విజయ్ ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భారత్ గురు రత్న అవార్డు అందుకున్న అసోసియేట్ ప్రొ॥ డాక్టర్ బుర్ల శ్రీనివాస్

మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా అవార్డు స్వీకరణ



పెద్దపల్లి, ప్రభాతవార్త: సీ ఎం ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ బుర్ల శ్రీనివాస్ భారత గురు రత్న అవార్డు 2026ను అందుకున్నారు. ఉపాధ్యాయ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా దైవ కార్యంగా భావిస్తూ విద్యార్థుల పట్ల అపారమైన ప్రేమ, శ్రద్ధ, సహనంతో సేవలందిస్తున్న ఆయన సంప్రదాయ బోధనకు భిన్నంగా కృత్యాధార, అనుభవపూర్వక బోధనా పద్ధతులకు ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులను తరగతి గదిలో చురుకైన భాగస్వాములుగా మారుస్తున్నారు. ఆటల ద్వారా, బొమ్మల ద్వారా, వివిధ బోధనాభ్యసన సామగ్రి (టీఎల్ ఎం) ద్వారా పిల్లలు భయం లేకుండా ఆనందంగా నేర్చుకునేలా ప్రోత్సహిస్తున్నారని, ప్రాథమిక విద్యను సులభతరం చేసేందుకు సృజనాత్మక టీఎల్ ఎంలను స్వయంగా రూపొందించడమే కాకుండా మండల రిసోర్స్ పర్సన్ (ఎంఆర్ పీ), జిల్లా రిసోర్స్ పర్సన్ (డీఆర్ పీ)గా ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ తన అనుభవాన్ని తోటి ఉపాధ్యాయులతో పంచుకుంటున్నారు. విద్యారంగంలో ఆయన చేస్తున్న విశిష్ట కృషిని గుర్తించి శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ ఈ నెల 6వ తేదీన హైదరాబాద్‌లోని రవీంద్రభారతి పైడి జయరాజ్ హాల్‌లో జరిగిన జాతీయ స్థాయి భారత గురు రత్న అవార్డు 2026 ప్రదానోత్సవంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పాలమూరు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎన్. శ్రీనివాస్, శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పట్నం కమల మనోహర్ చేతుల మీదుగా ఆయన ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. భారత్ గురు రత్న అవార్డు అందుకున్న అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ బుర్ల శ్రీనివాస్‌ను ఈ సందర్భంగా పలువురు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్‌లో మరిన్ని అవార్డులను అందుకోవాలని ఆకాంక్షించారు.

ముట్టడికి వెళ్తుండగా సంధ్యారాణి అరెస్టు



గోదావరిఖని ,ప్రభాతవార్త:చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణిని పోలీసులు అరెస్టు చేశారు. అసెంబ్లీ ప్రధాన గేటు వద్ద అదుపులోకి తీసుకుని మాదన్నపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ.. అక్రమ అరెస్టు లు, నిర్బంధాలతో ప్రజా పోరాటాన్ని అణచలేరన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతును ఎవరూ అణవివేయలేరని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం బీజేపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

ఎమ్మెల్సీ తాత మధు దిష్టిబొమ్మ దగ్ధం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త : తెలంగాణ శాసనసభ స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు తాత మధు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమే



నన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు సర్పంచులు బంగారి రమేష్ జిన్నా రామచంద్రారెడ్డి ఆకుల శ్రీనివాస్ మేకల లావణ్య జనార్ధన్ రెడ్డి ఉపసర్పంచ్ గోలి సుధాకర్ నాయకులు ఎండి మునీర్ మాదాసి సతీష్ గీస రాజయ్య తదితరులు ఉన్నారు

ప్రభుత్వ భూమి ఆక్రమణపై సమగ్ర విచారణ జరిపి

తగు చర్యలు తీసుకోవాలి మాజీ ఉపసర్పంచ్ దాసరి రమేష్



పెద్దపల్లి, ప్రభాతవార్త: ప్రభుత్వ భూమి ఆక్రమణపై సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని మాజీ ఉపసర్పంచ్ దాసరి రమేష్ విజ్ఞప్తి చేశారు. శ్రీరాంపూర్ మండలం పందిల్ల గ్రామ రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతోందని ఆరోపిస్తూ పందిల్ల మాజీ ఉపసర్పంచ్ దాసరి రమేష్ జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సర్కారు ఆధీనంలో ఉన్న స్థలంలోకి అక్రమంగా ప్రవేశించి కంచెలను, హెచ్చరిక బోర్డులను పడగొట్టి, రాత్రికి రాత్రే ట్రాక్టర్‌తో దున్ని ఆయిల్‌ఫామ్ మొక్కలు నాటారని ఆయన విమర్శించారు. రమేష్ అందించిన సమాచారం ప్రకారం.. పందిల్ల రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 805/3లో ఉన్న 4 ఎకరాల 20 గుంటల భూమిని గతంలోనే రెవెన్యూ అధికారులు తమ ఆధీనంలోకి తీసుకుని హద్దులు ఏర్పాటు చేశారు. అయినప్పటికీ కౌంజు కుమారస్వామి అనే వ్యక్తి ఆ భూమిలోకి అక్రమంగా చొరబడి సాగు చేస్తున్నాడని ఫిర్యాదులో స్పష్టం చేశారు. ఆ భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం లేదా నర్సరీ ఏర్పాటుకు కేటాయించాలని ఆయన కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు.

పెద్దపల్లి వార్త



సొంతింటి కలను తుంచేస్తున్న కాంగ్రెస్

పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్‌కు వినతి

పెద్దపల్లి, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించి పేదల జీవితాలతో చెలగాటమాడుతోందని సీపీఎం నాయకులు కల్లెపల్లి అశోక్, బీ ఆర్ ఎస్ నాయకులు తాడిచెట్టి శ్రీకాంత్ ధ్వజమెత్తారు. పేదల సొంతింటి కలను కాగితాలకే పరిమితం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తీరును మార్చుకోవాలని డిమాండ్ చేశారు. రెండున్నరేళ్లుగా రాఘవాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టకుండా పేదల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందని ఆరోపించారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా అర్హులను నిరాశకు గురిచేస్తున్నారని, సొంతింటి కల సాకారం చేసే వరకు విశ్రమించేది లేదని స్పష్టం చేశారు. ఈ సమస్యపై సీపీఎం, బీ ఆర్ ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ రాములును కలిసి వినతిపత్రం సమర్పించారు. రాఘవాపూర్‌లో అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా జాబితా ప్రకటించి, తక్షణమే నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తే సహించేది లేదని, కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రానున్న రోజుల్లో గ్రామస్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తామని, ఇళ్ల నిర్మాణం ప్రారంభమయ్యే వరకు పోరాటం ఆపేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మోదుంపల్లి శ్రవణ్, కుమ్మరి నవీన్, శ్రీశైలం, సందీప్, ప్రకాష్, అభి తదితరులు పాల్గొన్నారు.



అన్నప్రసాదం నిర్వహణకు రూ.10,116 వితరణ

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త: పెద్దపల్లి మండలం ముత్తారం గ్రామ పంచాయతీ పరిధిలో శ్రీశ్రీ భవాని ముక్తేశ్వర స్వామి ఆలయంలో సోమవారం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హన్మంతునిపేట గ్రామ సర్పంచ్ మ్యాడగోని శ్రీనివాస్ గౌడ్ శ్రావణ మాసం సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమ నిర్వహణ కోసం తనవంతుగా రూ.10,116 అందించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం సర్పంచ్ నల్లగొండ కుమార్ గౌడ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులతోపాటు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం..

ఎన్టీపీసీ,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసి, ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అధికారుల చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిగురు రవీందర్‌ను ఎన్‌టీపీసీ టిటిఎస్‌లో చదువుకున్న ఆయన పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు.తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుకు ప్రతిష్టాత్మకమైన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పట్ల పూర్వ విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. గురువు తమ జీవితాలకు అందించిన మార్గదర్శకత్వాన్ని గుర్తు చేసుకుంటూ శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. తమ గురువు సేవలకు రాష్ట్రస్థాయి గుర్తింపు లభించడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు.కార్యక్రమంలో బూడిద సతీష్, రమేష్, నవీన్, చిలుక రవి,పి శ్రీనివాస్, లక్ష్మణ్, ఫోటో శ్రీనివాస్,సుమిత,మల్లేశ్వరి, కృష్ణవేణి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై పోలీసుల దౌర్జన్యకు నిరసనగా మహా ధర్నా

రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్.. జిల్లా గ్రంథాలయ సంస్థ

మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి.. బిఆర్ఎస్ నేతల అరెస్ట్



చొప్పదండి,ప్రభాతవార్త: అసెంబ్లీ ప్రాంగణంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే ఎమ్మెల్సీలపై పోలీసుల దౌర్జన్య కాండకు నిరసన గా మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు బత్తిని సంపత్ ల ఆధ్వర్యంలో సోమవారం చొప్పదండిలో మహా ధర్నాకు దిగిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు. రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గ మండల కేంద్రంలో కాంగ్రెస్ వెయ్యి రోజుల అసమర్ధత పాలనపై, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు చొప్పదండి మండల కేంద్రంలో ఎమ్మార్వో ఆఫీస్ కు వెళ్లి ప్రజావాణిలో దరఖాస్తు నిర్ణయించుకోగా, రోడ్డుపై బైఠాయించిన సుంకె రవిశంకర్, ఏనుగు రవీందర్ రెడ్డి, స్థానిక బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేయగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఈ సందర్భంగా సుంకె రవిశంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డిలు మాట్లాడుతూ అధికారం చేపట్టి వెయ్యి రోజులు పూర్తయితున్న, కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీను కూడా నెరవేర్చలేదని, నేడు శాసనసభ సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా మా బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు తెలంగాణ ప్రజా గొంతుకై, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిలదీయాలని చూస్తే, అసెంబ్లీ గేటు బయటనే అరెస్టు చేశారని,బిఆర్ఎస్ పార్టీ మహిళా ఎమ్మెల్యేను మెడపట్టి తోసేసారని, ఇదేనా ప్రజాపాలన అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలేకే కాదు తెలంగాణ శాసనసభకు కూడా రక్షణ లేని పరిస్థితి ఈ రోజు ఏర్పడదని అన్నారు. బి ఆర్ ఎస్ నాయకులను కార్యకర్తలను ఎన్నిసార్లు అక్రమ అరెస్టు చేసిన, తెలంగాణ ప్రజలకు, మీరు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను నెరవేర్చే దాకా అడుగడుగునా ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డ్ కౌన్సిలర్ కొత్త సుమలత గంగారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ లు ఆరెల్లి చంద్రశేఖర్, గడ్డం చుక్కా రెడ్డి, మాజీ ఎంపీపీ చిలుక రవీందర్, జిల్లా కౌన్సిలర్ల ఫోరం మాజీ అధ్యక్షులు వడ్లూరి గంగ రాజు, యువజన అధ్యక్షులు మారం యువరాజ్ యాదవ్, నాయకులు మాచర్ల వినయ్ కుమార్, నలుమాచు రామకృష్ణ, మాడూరి శ్రీనివాస్, కొత్తూరి మహేష్ లోక రాజేశ్వర్ రెడ్డి, గాండ్ల లక్ష్మణ్, గొల్లపల్లి శ్రవణ్ కుమార్, బిసవేణి రాజశేఖర్, పెద్దల్లి అనిల్, నరేష్ రావణ్, పంబాల రవితేజ, రమేష్, సిరవేణి శ్రీకాంత్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఎక్సలెంట్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోండి

జిల్లా కార్యాలయం ప్రజావాణి లో ఫిర్యాదు చేసిన భక్తు విజయ్ కుమార్



చొప్పదండి,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన చైల్డ్ ఇన్ఫో యు డి ఐ ఎస్ ఇ+, ఎ పి ఎ ఎ ఆర్, పి ఇ ఎన్,యు డి ఐ ఎస్ ఇ+ లో మర్క్స్ ఆన్లైన్లో ఎంట్రీ లో భక్తు అద్వితశ్రీ 2023 నుండి 2026 వరకు 1, 2, 3 తరగతులు ఎక్సలెంట్ స్కూల్లో చదివిన ఆన్లైన్ చేయలేదని, మేము ఫీజులు కట్టి ఎంతో నమ్మకంతో చదివిస్తే కనీసం యు డి ఐ ఎస్ ఇ+ లో ఆన్లైన్ చేయలేదని, ఆన్లైన్ మర్క్స్ ఎంటర్ చేయడంలో యాజమాన్యం నిర్లక్ష్యమా బాధ్యత లేకుండా వ్యవహరించారని, తక్షణమే ఎక్సలెంట్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని భక్తు విజయ్ కుమార్ కరీంనగర్ కలెక్టర్ కార్యాలయం ప్రజావాణి లో సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఫిర్యాదులో ఎక్సలెంట్ పాఠశాలలో పి పి టి టి సి, డి ఈ డి, బీఈడీ ఉన్నారా అని కనీసం పరిశీలించని, పర్యవేక్షించని కోరారు. విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నారని, పిల్లల తల్లిదండ్రుల ఫీజులు కట్టి పాఠశాలకు పంపిస్తే, పిల్లల పేర్లు ఆన్లైన్ చేయకపోవడం వల్ల తీవ్ర ఆందోళనకు గురవుతున్నామని, తక్షణమే పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని విజయ్ కుమార్ కోరారు. లేనిపక్షంలో సమస్యను లిఖితపూర్వకంగా జిల్లా విద్యాధికారికి, జిల్లా కలెక్టర్ కు సృష్టికి తీసుకువెళ్తూ గతంలో లో కూడా మా కుమారుని ది యు డి ఐ ఎస్ ఇ చేయకపోవడం వల్ల సిరిసిల్ల జిల్లా కార్యాలయం కు వెళ్లి తల్లిదండ్రులమైన మేమే ఆన్లైన్ చేసుకున్నామన్నారు.ఆ పాఠశాలలో చదివే తల్లిదండ్రులు వెంటనే పాఠశాలకు వెళ్లి వారి పిల్లల డేటా యు డి ఐ ఎస్ ఇ ఉందో లేదో, పాఠశాల సిబ్బంది క్వాలిఫై టీచర్స్ ఉన్నారో లేదో, మోలిక వసతులు ఉన్నాయో లేవో తెలుసుకోవాలని కోరారు.



కాంగ్రెస్ పాలనపై ప్రజావాణిలో ఫిర్యాదు

మల్యాల, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజుల పూర్తయినా కూడా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని, ప్రజా సమస్యల నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ, సోమవారం మల్యాల మండలం టిఆర్ఎస్ శ్రేణులు మండల ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు, ఈ సందర్భంగా ఎన్నికల హామీలను నెరవేర్చాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి ప్రజావాణి కేంద్రం వరకు ర్యాలీ ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు, కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు జనగం శ్రీనివాస్, నాయకులు అయిల్నేని సాగర్ రావు, తైదల శ్రీలత, నరేందర్ రెడ్డి, తాటిపాముల రాజేందర్ ,మిట్టపల్లి దశరథం, బద్దం తిరుపతిరెడ్డి, మధుసూదన్ రావు, అనిల్ రెడ్డి, దొంతర వేణి శేఖర్, బెజ్జంకి చిన్న దుర్గయ్య, సలీం, సుంకే లచ్చన్న, పుష్పలత, కాలికంటి స్వామి గౌడ్, గడ్డం మల్లారెడ్డి, కొండ బత్తిని త్రినాథ్ , బాల సంజీవ్ , తిరుపతి గౌడ్ తో పాటు పలు గ్రామాల బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు,



అక్రమ అరెస్టులకు భయపడేది లేదు

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త: అసెంబ్లీ ప్రాంగణంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసులతో చేయించిన దౌర్జన్య కాండను ఖండిస్తున్నామని ఖబర్దార్ రేవంత్ రెడ్డి అని గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి హెచ్చరించారు. అసెంబ్లీ ముందు తెలంగాణ ఎమ్మెల్యేలపై పోలీసులు ప్రవర్తించిన తీరుపై సోమవారం చొప్పదండి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ వెయ్యి రోజులు గడిచిన ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని తెలంగాణ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి నల్ల టి షర్టు ధరించి నిరసన తెలిపేందుకు వెళితే వారిని అడ్డుకొని అక్రమ అరెస్టు చేయడం అమానుషమని అన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన చేపట్టే హక్కు లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ కు పోయేకాలం దగ్గరికి వచ్చిందని రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే మళ్లీ వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఏనుగు రవీందర్ రెడ్డిని అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషనుకు తరలించారు.

ఛలో మంచిర్యాల సభను విజయవంతం చేయాలి

మల్యాల ,ప్రభాతవార్త: జనసేన పార్టీ అధినేత ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈనెల 10న తలపెట్టిన చలో మంచిర్యాల ఆత్మీయ సమావేశం విజయవంతం చేయాలని చొప్పదండి నియోజకవర్గం జనసేన సీనియర్ నాయకులు మొగిలిపాలెం రమేష్ కోరారు, మంచిర్యాల కాలేజీ రోడ్డు లోగల పద్మనాయక కళ్యాణ మండపంలో జరిగే పెద్దపల్లి, ఆదిలాబాద్ పార్లమెంట్ స్థాయి పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశం కు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హాజరవుతున్నందున ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు,

చొప్పదండి వార్త





అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సంగ నరేష్

చొప్పదండి,ప్రభాతవార్త: బిజేపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బిజేవైయం రాష్ట్ర అధ్యక్షులు కుండె నారపరాజు రామచందర్ రావు తలపెట్టిన చలో అసెంబ్లీ ముట్టడి పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం ఆధ్వర్యంలో తరలివచ్చిన కరీంనగర్ జిల్లా బిజేపి, బిజేవైయం కార్యకర్తలు అసెంబ్లీ దగ్గరికి చేరుకున్న సమయంలో అసెంబ్లీ గేటు ముందు అక్రమంగా అరెస్టు చేసి చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారని నరేష్ తెలిపాడు. ఈ సందర్భంగా బిజేవైయం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సంగ నరేష్ మాట్లాడుతూ 40 లక్షల మంది విధ్యార్థుల కు సుమారు 15,000 వేల కోట్ల రూపాయల ఫీజు రీఎంబర్స్మెంట్ ఇవ్వక ఈ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాల భవిష్యత్తు ను అందకారం లోకి నెట్టిందని, వారు పై చదువల కోరకు వెల్దామంటె వారికి కళాశాలల యాజమాన్యాలు సర్టిఫికేట్లను ఇవ్వక వారిని ఇబ్బందులకు గురి చేస్తుందని, రీఎంబర్స్మెంట్ విద్యార్థుల కు ప్రభుత్వం ఇచ్చే భిక్ష కాదు వారి హక్కు అని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి వారి యొక్క రీ ఎంబర్స్మెంట్ డబ్బులను విడుదల చేయాలని లేని యొడల రానున్న రోజుల్లో ఉధ్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

నారుమడిలో తీసుకోవలసిన జాగ్రత్తలపై శిక్షణ



చొప్పదండి,ప్రభాతవార్త: చొప్పదండి మండలం వెదురుగట్ట రైతువేదిక లో సోమవారం ఆత్మ ఆధ్వర్యం లో వ్యవసాయ శాఖ అనుసంధానంతో వరి పొలంబడిలో భాగంగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కరీంనగర్ కోఆర్డినేటర్, డా. మధుకర్ శాస్త్రవేత్త మాట్లాడుతూ వరి లో విత్తనశుద్ధి, నారుమడి లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నీటి యాజమాన్యం లో భాగంగా తడి పొడి పద్ధతి గురించి, ఎరువుల యాజమాన్యం లో భాగంగా యూరియా వాడకం మూడు దఫాలు గా 45 కిలోల చొప్పున వేయాలని, కలుపు యాజమాన్యం, సేంద్రియ, ప్రకృతి వ్యవసాయంలో నిమాస్త్రం, జీవామృతం, ఘనాజీవమృతం తయారీ విధానం కెగురించి, ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న వరిలో ఏడు సన్న రకాల గురించి వివరించారు. ఎ ఇ ఒ సంపత్ మాట్లాడుతూ రైతులు డిజిటల్ పంట సర్వే లో వాలంటీర్ పొలం వద్దకు వచ్చినపుడు పంట వివరాలూ చెప్పి నమోదు చేసుకోవాలనీ, సన్నవడ్ల నమోదు ఈ నెల 9వ తేదీ లోపు చేసుకోవాలని తెల్పారు. ఈ కార్యక్రమంలో వెదురుగంట సర్పంచ్ పురంశెట్టి శ్రీనివాస్, ఏ ఈ ఒ సంపత్, ఆత్మబిటిఎం స్రవంతి, పంచాయతీ సెక్రెటరీ శిరీష్, పాల్గొన్నారు.

గుడి పేటలో కార్మికులకు ఉచిత వైద్య శిబిరం

మల్యాల, ప్రభాతవార్త: మల్యాల మండలంలోని గుడి పేట గ్రామ పంచాయతీలో సోమవారం కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు, ఈ సందర్భంగా గ్రామంలో లేబర్ కార్డు పొందిన భవన నిర్మాణ రంగ కార్మికులకు వివిధ రకాల వ్యాధులకు సంబంధించి హెల్త్ సూపర్వైజర్ శిరీష వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం మందులను అందజేశారు, కార్యక్రమంలో గుడి పేట సర్పంచ్ ఇట్టి రెడ్డి శ్వేత అంజిరెడ్డి, ఉప సర్పంచ్ అనిత, వివో అధ్యక్షులు సాత్విక ,స్వప్న పాల్గొన్నారు,



కార్పొరేషన్‌లో సమరభేరి

కాంగ్రెస్, బీజేపీల వైఫల్యాలపై బీఆర్ఎస్ ధర్నా

కరీంనగర్‌లో హోరెత్తిన నిరసన గళం

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:

ప్రభుత్వ వెయ్యి రోజుల పాలన, కరీంనగర్ నగరపాలక సంస్థలో బీజేపీ పాలనపై బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టారు. ప్రజా సమస్యలను గాలికొదిలేశారంటూ నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట బీఆర్ఎస్ శ్రేణులు భారీ నిరసన చేపట్టాయి. నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఆందోళనలో కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా హరిశంకర్ మాట్లాడుతూ నగర పాలన పూర్తిగా కుంటుపడిందని ఆరోపించారు. వీధి దీపాలు వెలగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారి చెత్త పేరుకుపోతోందని, తాగునీటి సరఫరాలో తీవ్ర అంతరాయాలు ఏర్పడుతున్నాయని విమర్శించారు. నగరపాలక సంస్థలో అవినీతి రాజ్యమేలుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, నగరంలో



బీజేపీ పాలన సాగుతున్నా కరీంనగర్ అభివృద్ధి శూన్యంగా మారిందన్నారు. కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ప్రస్తుత పాలకులు కొత్తగా చేసిందేమీ లేదని విమర్శించారు. అనంతరం 66 డివిజన్ల ప్రజా సమస్యలపై నగరపాలక సంస్థ ప్రజావాణిలో వినతిపత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణరావు, మాజీ మేయర్ రవీందర్ సింగ్, పొన్నం అనిల్‌కుమార్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన జీవనశైలితోనే ఉత్తమ సమాజం

పోషకాహార వారోత్సవాలలో వక్తలు



కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త

:ఆరోగ్యకరమైన జీవనశైలితోనే ఉత్తమ సమాజం నిర్మితం అవుతుందని పలువురు వక్తలు సూచించారు. శ్రీసరస్వతి శిశుమందిర్ హైస్కూల్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ వీక్, గ్రాండ్ పేరెంట్స్ డే కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో కుటుంబ విలువలు, పెద్దల పట్ల గౌరవం, ఆరోగ్యం, పౌష్టికాహారం పట్ల అవగాహన పెంపొందించడమే కార్యక్రమాల ముఖ్య ఉద్దేశ్యమని వారు అన్నారు. విద్యార్థుల తాత, నానమ్మ, అమ్మమ్మలను పాఠశాలకు ఆహ్వానించి, వారి గ్రాండ్ చిల్డ్రన్‌తో పాదసేవ చేయించారు. డా.అనూష విద్యార్థులకు పౌష్టికాహారం ప్రాముఖ్యత, సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ మోర రణధీర్, 38వ వార్డు కార్పొరేటర్ దేవసాని సరస్వతీ సత్యం, 36వ వార్డు కార్పొరేటర్ కోడూరి చంద్ర ఇంజనీర్ కోల అన్నారెడ్డి, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు ఎర్రమరాజు సింగమ రాజు, సభ్యులు తణుకు మహేష్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మ్యాదమ్ శివకాంత్, బట్టు వినోద్, మెతుకు కృష్ణ చైతన్య, అయిత సూరజ్ తదితరులు పాల్గొన్నారు

దళిత స్పీకర్‌పై దుర్భాషలు..

తాతా మధు ఎమ్మెల్సీ సభ్యత్వం రద్దు చేయాలి

కాంగ్రెస్ నేత వెలిచాల రాజేందర్‌రావు డిమాండ్

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త

తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కించపరిచేలా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. స్పీకర్‌ను ఏకవచనంతో సంబోధిస్తూ అవమానకరంగా మాట్లాడటం తాతా మధు అహంకారానికి పరాకాష్ట అని మండిపడ్డారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌ను అవమానించడం ఒక్క వ్యక్తిని కించపరచడం కాదని, దళిత సమాజంతో పాటు రాజ్యాంగం, ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనన్నారు. తాతా మధుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. క్రిమినల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే తాతా మధు ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దుచేసేలా శాసన మండలి చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజాప్రతినిధులు ప్రభుత్వ విధానాలను విమర్శించ వచ్చని, ప్రశ్నించ చవచ్చని,కానీరాజ్యాంగ పదవుల్లో ఉన్నవారిని వ్యక్తిగతంగా దూషించడం సమర్థనీయం కాదని స్పష్టం చేశారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



అనుమతులు ఇవ్వొద్దంటూ ఫిర్యాదు

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త



:కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వార్డు నంబర్ 30, సర్వే నంబర్ 53/ఏలో అక్రమంగా ప్రహరీ గోడ నిర్మించారని, సదరు స్థలంలో ఎలాంటి గృహ నిర్మాణ అనుమతులు ఇవ్వొద్దని కోరుతూ మాజీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్, దీకొండ శేఖర్ బాబు మున్సిపల్ కమిషనర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ప్రకారం స్థానిక కార్ఖనగడ్డ ప్రాంతంలోని సర్వే నంబర్ 53/ఏలో గల 11 గుంటల భూమిని కల్లవెల్లి బాలరాజు అనే వ్యక్తి అక్రమంగా కబ్జా చేసి చుట్టూ ప్రహరీ గోడ నిర్మించారని ఆరోపించారు. తనకు ఎలాంటి హక్కులు లేని భూమిలో నుంచి సుమారు 002 గుంటల భూమిని ఇతరులకు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. ప్రస్తుతం సదరు స్థలంలో గృహ నిర్మాణానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. రాత్రివేళల్లో కొందరు వ్యక్తులను తీసుకువచ్చి స్థలాన్ని విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సదరు వ్యవహారంపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను నిగ్గు తేల్చాలని కోరారు. సర్వే నంబర్ 53/ఏలో నిర్మించినట్లు ఆరోపిస్తున్న అక్రమ ప్రహరీ గోడను తొలగించడంతో పాటు, విచారణ పూర్తయ్యే వరకు ఎలాంటి గృహ నిర్మాణ అనుమతులు మంజూరు చేయవద్దని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు.

రూరల్ పోలీసుల సమర్థత: పోగొట్టుకున్న రూ. లక్ష విలువైన ఐఫోన్ రికవరీ

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త

:కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సాంకేతిక పరిజ్ఞానంతో పోగొట్టుకున్న ఖరీదైన ఫోన్‌ను రికవరీ చేసి బాధితురాలికి అందజేశారు.

నగునూరు గ్రామంలోని ప్రతిమ హాస్పిటల్ వద్ద భవ్యవాణి అనే మహిళ తన రూ.1,000,000 విలువైన ఆపిల్ ఐఫోన్‌ను పోగొట్టుకున్నారు. దీనిపై ఆమె కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు సీఈఐఆర్ టెక్నాలజీ ఆధారంగా విచారణ చేపట్టారు. సిబ్బంది సాంకేతిక సాయంతో ఫోన్‌ను ట్రేస్ చేసి జగిత్యాలలో స్వాధీనం చేసుకున్నారు.

రికవరీ చేసిన ఐఫోన్‌ను కరీంనగర్ రూరల్ ఇన్ స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి బాధితురాలు భవ్యవాణికి పోలీస్ స్టేషన్‌లో అందజేశారు. త్వరితగతిన ఫోన్‌ను ట్రేస్ చేయడంలో ప్రతిభ చూపిన టెక్ టీమ్ కానిస్టేబుళ్లు చిట్యాల



రాంసాయి, కీర్తనలను ఈ సందర్భంగా సీఐ నిరంజన్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.పోగొట్టుకున్న ఫోన్‌ను తక్కువ సమయంలోనే తిరిగి అందించిన కరీంనగర్ రూరల్ పోలీసులకు, టెక్ టీమ్‌కు బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు

పండుగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

ప్లీజ్ కమిటీ సమావేశంలో ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్

కొత్తపల్లి , సెప్టెంబర్ 7(ప్రభాతవార్త)

వినాయక చవితి సందర్భంగా కొత్తపల్లి మండల పోలీస్ స్టేషన్ లో ప్రజా ప్రతినిధులు వినాయక మండపాల నిర్వాహకులు స్థానిక నాయకులతో కొత్తపల్లి పోలీస్ స్టేషన్ లో ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర ఆధ్వర్యంలో ప్లీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇన్స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ మాట్లాడుతూ వినాయక చవితి వేడుకలతో పాటు రాబోయే దసరా నవరాత్రి ఉత్సవాలు ఇతర పండుగలను ప్రజలు శాంతియుత వాతావరణం లో సామరస్య భావనతో పరస్పర సహకారంతో నిర్వహించుకోవాలని ఎలాంటి ఉద్రిక్తతలకు అసాంఘిక కార్యక్రమా లకుతావు లేకుండాశాంతియుతంగా నిర్వహించుకోవాలని సూచించారు



బాధితుల పునరావాసానికి భరోసా సఖీ కంద్రం

సఖి కేంద్రంను సందర్శించిన సమాఖ్య కార్యవర్గం

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త

:బాధిత మహిళలు, యువతులు, బాలికల పునరావాసానికి భరోసా సఖీ కంద్రం అని డిఆర్డిఓ గీత, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి అన్నారు. సఖి కేంద్రం అందించే సేవల గురించి తెలుసుకొని ఆపదలో ఉన్న వారికి తగిన సహాయం చేసేందుకు గాను కరీంనగర్ జిల్లాలోని జిల్లా, మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులు సప్తగిరికాలనీలో గల సఖి సెంటర్ ను సందర్శించారు. సఖి వన్ స్టాప్ సెంటర్ ద్వారా వివిధ రకాల హింసలకు గురైన బాధిత మహిళలు, బాలికలకు అందించే తాత్కాలిక వసతి, కౌన్సిలింగ్, న్యాయ, పోలీస్, వైద్య సహాయం, రెస్క్యూ వంటి అత్యవసర సేవల గురించి సఖి నిర్వాహకులు వారికి వివరించారు.

మహిళా హెల్ప్ లైన్ 181 కు బాధిత మహిళలు ఫోన్ చేసినప్పుడు అందించే అత్యవసర సేవల గురించి, సీడాక్ సిస్టం ద్వారా సఖి సిబ్బంది వివరించారు. మహిళలు, పిల్లలు దివ్యాంగులు, వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్స్ శాఖ ద్వారా చేపట్టి నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి, మహిళా సాధికారక, డిజిటల్ అక్షరాస్యత ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సఖి నిర్వాహకురాలు దామెర లక్ష్మి, సఖి కేంద్రం, డీహెచ్ఈడబ్ల్యూ, శక్తి సదన్ సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారంకు ఎంపికైన అధ్యాపకుడికి ఘన సన్మానం

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త ఎస్.ఆర్.ఆర్.ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల,కరీంనగర్‌లో వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం-2026కు ఎంపికైన కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకుడు డా, పడాల తిరుపతిని ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయిలో అత్యున్నత గౌరవాన్ని అందుకున్న తమ సహచర అధ్యాపకుడిని అభినందిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.వృక్షశాస్త్ర విభాగాధిపతి, పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ తిరుకొవెల శ్రీనివాస్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని డా. పడాల తిరుపతిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా అభినందించారు.

కాంగ్రెస్ ఎన్నికల హామీల అమలులో పూర్తిగా విఫలమైంది

బీఆర్ఎస్‌మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి

ముత్తారం, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో పూర్తిగా విఫలమైందని బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం ముత్తారం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా బీఆర్ ఎస్ నాయకులు ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం సమర్పించి, ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆ తర్వాత మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తా వద్ద బీ ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి నేతృత్వంలో నోట్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిశ్శబ్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అధికారంలోకి రావడానికి ముందు మహిళలు, రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో అవాస్తవ హామీలు ఇచ్చిందని, పీఠం ఎక్కిన తర్వాత వాటిని పూర్తిగా గాలికొదిలేసిందని మండిపడ్డారు. మహిళలకు ప్రకటించిన ఆర్థిక భరోసా పథకాలు ఆశించిన స్థాయిలో అమలు కావడం లేదని, విద్యారంగానికి ఇచ్చిన హామీలు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని ఆరోపించారు.. రాష్ట్రవ్యాప్తంగా సర్వత్రా వ్యతిరేకత పెరుగుతోందని, ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీల అమలుకు స్పష్టమైన కార్యాచరణ



ప్రకటించాలని కోరారు. ఈ ఆందోళన కార్యక్రమ సమాచారం అందుకున్న ముత్తారం ఎస్సై రవికుమార్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బీ ఆర్ ఎస్ నాయకులను సముదాయించారు. అనంతరం నాయకులు తమ శాంతియుత నిరసనను ముగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జక్కుల ముత్తయ్య, మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, కేశనపల్లి మాజీ సర్పంచ్ నూనె కుమార్, మాజీ ఎంపీటీసీ పప్పు స్వరూప చంద్రమోళి, నాయకులు తిత్తుల శ్రీనివాస్, గాదం శ్రీనివాస్, రాగమళ్ల మధూకర్, నాంసాని సమ్మయ్య, భూపల్లి మొగిలి, పోతిపెద్ది రాజిరెడ్డి, ఐతె రాజు, శేరు స్వామి, నరెడ్ల రమేష్ తదితరులున్నారు.

వెయ్యి రోజుల పాలనలో హామీల అమలులో ప్రభుత్వం విఫలం

ప్రజావాణిలో వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకులు

రామగిరి ప్రభాతవార్త అధికారం లక్ష్యంగా అడ్డదిడ్డంగా ఆరు గ్యారింటీలు, "420" హామీలు ఇచ్చి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ప్రజల ముందు "420" గా నిలిచిందని రామగిరి బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శంకేశి రవీందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ ఆరోపించారు.రామగిరి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో వంద రోజుల్లో వెయ్యి రోజుల పాలనలో హామీల అమలులో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని ఆచరణలో వెంటనే అమలు చేయాలని కోరుతూ ఎంపీడీవో బద్రి శైలజ రాణి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు ఇచ్చిన హామీలను నెరవేర్చడం ఏమోకాని ఉన్న సంక్షేమ పథకాలను కూడా ఎత్తేసే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం పాల్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు బీమా పథకానికి ఇన్స్యూరెన్స్ చేయకపోవడంతో ఈ పతకాలు ఇక పై ఉండకపోవచ్చునని రైతులు ఆందోళన చెందుతున్నా రన్నారు. అలాగే కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ లాంటి పథకాల అమలుపై కూడా నీలినీడలు



అలుముకుంటున్నాయన్నారు. అన్ని వర్గాల ప్రజలను మాయ మాటలతో మభ్యపెట్టి ఓట్లను దండుకుని గద్దెనెక్కినంకా.. మాట మార్చి దగా చేసిన కాంగ్రెస్ పార్టీకి రాబోయే కాలంలో తగిన బుద్ది చెప్పడానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో కాపర బోయిన భాస్కర్, భుక్య ఆశ కుమారి, కుళ్ళ అశ్విని ,పుల్లెల కిరణ్, రోడ్డ శ్రీనివాస్, బొంకూరి పోషం, రేండ్ల కుమార్, రేండ్ల అశోక్, దామెర శ్రీనివాస్, అసం తిరుపతి, అశోక్, సల్పల సదానందం, జాపతిశేఖర్, బత్తిని ప్రశాంత్, బిసగోని శ్రావణ్, తదిత రనాయకులు పాల్గొన్నారు.

నూతన షాపును ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలోని గడ్డం పుష్పలత మారుతి దంపతులు ఏర్పాటు చేసిన లక్స్ ఫ్యాషన్స్ షాపు ప్రారంభోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహకులు గడ్డం పుష్పలత మారుతి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, కేశనపల్లి మాజీ సర్పంచ్ నూనె కుమార్, మాజీ ఎంపీటీసీ పప్పు స్వరూప చంద్రమోళి, నాయకులు తిత్తుల శ్రీనివాస్, గాదం శ్రీనివాస్, రాగమళ్ల మధూకర్ తదితరులున్నారు.

నూతన గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో కల్వచర్ల హైమావతి జగన్ దంపతుల నూతన గృహ ప్రవేశ వేడుక సోమవారం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహ ప్రవేశం చేసిన కల్వచర్ల హైమావతి జగన్ దంపతులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, కేశనపల్లి మాజీ సర్పంచ్ నూనె కుమార్, మాజీ ఎంపీటీసీ పప్పు స్వరూప చంద్రమోళి, నాయకులు తిత్తుల శ్రీనివాస్, గాదం శ్రీనివాస్, రాగమళ్ల మధూకర్ తదితరులున్నారు.

మాజీ ఎంపీటీసీకి ఎమ్మెల్యే పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారం మండలం కేశనపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రామగల్ల రాజయ్య, రాజమ్మలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సోమవారం పరామర్శించారు. వారు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా, విషయం తెలుసుకున్న ఆయన వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, ధైర్యం చెప్పారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా మచ్చుపేట గ్రామానికి చెందిన అలిశెట్టి బుచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, మాజీ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, కేశనపల్లి మాజీ సర్పంచ్ నూనె కుమార్, మాజీ ఎంపీటీసీ పప్పు స్వరూప చంద్రమోళి, నాయకులు తిత్తుల శ్రీనివాస్, గాదం శ్రీనివాస్, రాగమళ్ల మధూకర్ తదితరులున్నారు.

బోనస్‌కు వివరాలు నమోదు చేయించాలి

ముత్తారం, ప్రభాతవార్త: ముత్తారం మండలంలో ప్రస్తుత వానాకాలం సీజన్‌లో వరి పండిస్తున్న రైతులు వరి పంటకు బోనస్ అందాలంటే డిజిటల్ క్రాప్ సర్వేలో కచ్చితంగా వివరాలు నమోదు చేయించాలని ముత్తారం మండల వ్యవసాయ అధికారి జె.అనూష ఒక ప్రకటనలో సూచించారు. గ్రామాల్లో పంటల సాగు వివరాలు (డిజిటల్ క్రాప్ సర్వే) నమోదు చేస్తున్న వాలంటీర్లు లేదా సర్వేయర్ల వద్ద రైతులు తమ వరి పంట రకాల సాగు వివరాలను కరెక్ట్‌గా నమోదు చేయించుకోవాలని సూచించారు. లేనిపక్షంలో ప్రభుత్వం ప్రకటించిన క్వింటాలుకు 500 రూపాయల చొప్పున ఇచ్చే బోనస్ వర్తించదని స్పష్టం చేశారు. రైతులు తప్పనిసరిగా ఏ రకం వరి సాగు చేశారో తప్పక వాలంటీర్లకు తెలిపి నమోదు చేయించుకోవాలన్నారు. అలాగే వరితో పాటు పత్తి పంట, మొక్కజొన్న పంట సాగు వివరాలను కూడా తప్పకుండా నమోదు చేయించుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

శ్రీపాద రావు దక్కిన అరుదైన గౌరవం

అసెంబ్లీ సెంట్రల్ హాల్ కు శ్రీపాద నామకరణం

మంథని ప్రభాతవార్త: ఉమ్మడి రాష్ట్ర శాసనసభాపతి దివంగత దుద్దిల్ల శ్రీపాదరావు స్మారకంగా నూతనంగా నిర్మాణం చేసిన రాష్ట్ర అసెంబ్లీ సెంట్రల్ హాల్ కు రాష్ట్ర ప్రభుత్వం శ్రీపాదరావు పేరును పెట్టడంతో ఆయనకు అరుదైన గౌరవం లభించినట్లు అయింది. ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గా వ్యవహరించిన శ్రీపాదరావు ఆనాటి ప్రతిపక్ష నాయకుడు ఎన్టీ రామారావు చేత ప్రశంసలందుకున్నారు. ఉమ్మడి రాష్ట్ర అసెంబ్లీకి స్పీకర్ గా పనిచేసి అత్యున్నత సేవలు అందించిన వ్యక్తి శ్రీపాదరావు. ఆయన సేవలను ఆనాటి అధికార, ప్రతిపక్ష సభ్యులు సైతం కొనియాడటం విశేషం.ఆయన స్మారకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అసెంబ్లీ లో నూతనంగా నిర్మించిన సెంట్రల్ హాల్ కు శ్రీపాదరావు పేరు పెట్టడం ఆయన చేసిన సేవలకు మరింత గుర్తింపు లభించింది. కాగా అసెంబ్లీ సెంట్రల్ హాల్ కు శ్రీపాదరావు పేరు పెట్టడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు అసెంబ్లీ స్పీకర్ ప్రసాదరావు, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర మంత్రులకు ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.

మంథని వార్త



ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్న ప్రభుత్వం

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇందరమ్మ పాలన చేస్తామని చెప్పి ఎమర్జెన్సీ రోజులను తలపించేలా పాలన ఉందని, మళ్లీ చీకటి రోజులు కన్పిస్తున్నాయని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ ప్రభుత్వ వేయి రోజుల పాలనపై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నల్ల దుస్తులతో అసెంబ్లీలోకి వెళ్తేంటే అడ్డుకుని అరెస్ట్ చేయడం, మహిళలైన సునీత లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డిలపై పోలీసులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ మంథని పాత పెట్రోల్ బంక్ సమీపంలోని పెద్దపల్లి కాటారం ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల గొంతుకై వేయి రోజుల కాంగ్రెస్ పాలనపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీలో ఎక్కడ నిలదీస్తారోననే భయంతో అడ్డుకున్నారని, మహిళలని చూడకుండా చిత్రహింసలకు గురి చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. పోలీసులను అడ్డు పెట్టుకుని ఎన్ని ఇబ్బందులు పెట్టినా బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తూనే ఉంటుందని రేవంత్‌రెడ్డి గమనించాలన్నారు. ఆరు గ్యారెంటీలు వంద రోజుల్లో, 420హామీలు ఐదేండ్లలో చేస్తామని చెప్పారని, ఆరు గ్యారెంటీల్లో ఒక్కటి అమలుకాలేదని, దీనిపై దృష్టి పెట్టాల్సిన రేవంత్‌రెడ్డి ప్రతిపక్షాలపై కుట్రలు చేస్తూ డైవర్షన్ పాలిటిక్స్‌లో నిమగ్నమయ్యారని దుయ్యబట్టారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఏదో ఒక కొత్త పథకమో, సంక్షేమమో, గొప్ప కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లారని, కానీ కాంగ్రెస్సోళ్లు మాత్రం ఢిల్లీకి కప్పం కట్టేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలు పోటీ పడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన ఢిల్లీ పార్టీలైన కాంగ్రెస్ బీజేపీలు ఎన్నడూ తెలంగాణ రాష్ట్రం కోసం ఆలోచించలేదని, కేంద్రంలో ఈనాడు అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్రానికి ఇప్పటి వరకు ఐదు పైసలు ఇవ్వలేదన్నారు. ఉన్న డబ్బంతా రాహుల్‌గాంధీకి చేరవేయడంలలో రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు కాంపిటీషన్ చూపిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరువాలని, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీలకు రానీయకపోతే గడపగడపకు తిరుగుతాం, ఇంటింటికి పోతామని, అందరిని అప్రమత్తం చేస్తామని, రెండేళ్ల కాలంలో ప్రజలను చైతన్యం చేసి మీ ఆరాచకాలను వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విజయవంతమైన ఉచిత వైద్య శిబిరం

మంథని రూరల్ ప్రభాతవార్త: మండలంలోని దుబ్బపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో గ్రామంలోని పలువురు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వీరికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో ఎంఎల్ హెచ్ పి శ్రీజ, వైద్య సిబ్బంది భాగ్యలక్ష్మి, దామోదర్, రాజేందర్, ఆశా వర్కర్లు పద్మ, రాజమణి, సావిత్రి, అంగన్వాడీ టీచర్ పద్మ పాల్గొన్నారు.



అసెంబ్లీకి రానీయకుండా అడ్డుకున్నా పోరాటం ఆగదు

ఎమ్మెల్యేల అరెస్టులకు నిరసనగా బీఆర్ఎస్ రాస్తారోకో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన మాజీ మంత్రి

పెగడపల్లి, ప్రభాతవార్త: బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను శాసనసభలోకి వెళ్లకుండా అడ్డుకుని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో సోమవారం పెగడపల్లి మండల కేంద్రంలో భారీ రాస్తారోకో నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద రహదారిపై బైఠాయించిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం, పోలీసుల వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తన అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి, ప్రజా సమస్యలను పక్కదారి పట్టించేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను అసెంబ్లీకి రానీయకుండా అడ్డుకున్నా తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామని అన్నారు. కార్యక్రమంలో లోక మల్లారెడ్డి, ఇరుగురాల ఆనందం, గోలి సురేందర్ రెడ్డి, ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి, గాజుల గంగాధర్, రామచంద్రం, తాటిపర్తి శోభారాణి, మాదారపు కరుణాకర్ రావు, మంత్రి వేణుగోపాల్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, కొమురెల్లి ఆనందం, కుంటాల వనజ శ్రీనివాస్, ఆసంపల్లి



రజిత, పులి రాజేశం, రాచకొండ ఆనంద్, ఉప్పులంచ లక్ష్మణ్, రాజు ఆంజనేయులు, మమ్మద్ జానీ పాషా, వెల్మ సత్యనారాయణరెడ్డి, గంద్ర ప్రవీణ్ రావు, పలుమార్ విజయ్ యాదవ్, నాగుల రాజశేఖర్ గౌడ్, బోగ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పుష్కర వైభవానికి ధర్మపురి సిద్ధం!

రూ.200 కోట్లతో అభివృద్ధి పనులు

పుష్కరాల నాటికి భక్తులకు మెరుగైన వసతులు

గోదావరి పుష్కరాలను వైభవంగా నిర్వహిస్తాం.

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క.

ధర్మపురి, ప్రభాతవార్త: రానున్న గోదావరి పుష్కరాల్లో భాగంగా ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధికి రూ . 200 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని, 2027 లో నిర్వహించే గోదావరి పుష్కరాలను వైభవంగా నిర్వహిస్తామని ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ఉగ్ర నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు సోమవారం తెల్లవారుజామున మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుతో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని పురాతన ఆలయాల పరిరక్షణ, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, పుష్కరాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరంలోని ప్రముఖ ఆలయాలను అభివృద్ధి చేయడంతో పాటు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. పుష్కరాల అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.వెయ్యి కోట్లు కేటాయించడం జరిగిందని,వాటిలో ధర్మపురి నియోజక వర్గంలో పుష్కరాల అభివృద్ధి పనులకు ఇప్పటికే రూ.117 కోట్లు కేటాయిం చగా, తాజాగా మరో రూ.80 కోట్లు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వచ్చే పుష్కరాల భక్తులకు అవసరమయ్యే విధంగా అభివృద్ధి పనులను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. వందల ఏళ్ల చరిత్ర కలిగిన ఉగ్ర నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు రూ.10 కోట్లను ప్రభుత్వం కేటాయించిందని, ఈ కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని, పుష్కరాల నాటికి ఆలయ పునర్నిర్మాణ పనులను పూర్తి చేసి భక్తులకు మరింత



మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. అంతకుముందు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన.

పర్యటనలో భాగంగా ధర్మపురి మండలం తిమ్మాపూర్‌లో రూ.2.48 కోట్లతో నిర్మించనున్న నూతన సబ్‌స్టేషన్ పనులకు, ధర్మపురిలో రూ.22.16 కోట్లతో చేపట్టనున్న పుష్కర ఘాట్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే ధర్మపురి, కోటిలింగాల ప్రాంతాల్లో రూ.58.55 కోట్లతో చేపట్టనున్న తొమ్మిది రహదారుల నిర్మాణ పనులను ప్రారంభించారు.

ప్రజల సహకారంతో అభివృద్ధి: మంత్రి లక్ష్మణ్ కుమార్

శ్రీ లక్ష్మీనరసింహస్వామి దయ, ధర్మపురి ప్రజల ఆశీస్సులతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న పనులతో ధర్మపురి క్షేత్రానికి మరింత వైభవం చేకూరుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ట్రాన్స్‌కో సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, ఎస్పీ అశోక కుమార్, అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్,ఆర్డిఓ మధుసూదన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి, దేవస్థానం ఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కోటేశ్వరుడి ఆలయానికి ఆధునిక హంగులు

సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

వెల్గటూర్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త : శ్రీ పార్వతి కోటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఆలయ జీర్ణోద్ధరణ, పునర్నిర్మాణం, రాజగోపుర నిర్మాణం కోసం రూ.4.5 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులను సోమవారం మంత్రి ప్రారంభించారు. 2027 గోదావరి పుష్కరాల నేపథ్యంలో కోటిలింగాల క్షేత్రానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. కోటిలింగాల క్షేత్రానికి చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉందని మంత్రి పేర్కొన్నారు. గోదావరి పుష్కరాల సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ పరిసరాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆలయ పునర్నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి భక్తులకు ఆహ్లాదకరమైన ఆధ్యాత్మిక వాతావరణం కల్పించాలని సూచించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు స్వామివారి శేషవస్త్రంతో పాటు చిత్రపటాన్ని అందజేశారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి, కమిటీ సభ్యులు, అర్చకులు మంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రూ.4.5 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులతో ఆలయానికి నూతన రూపం రానుండటంతో పాటు పుష్కరాలకు వచ్చే భక్తులకు మరింత మెరుగైన వసతులు అందుబాటులోకి రానున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సహాయ కమిషనర్ ఎన్. సుప్రియ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాజేష్, గ్రామ సర్పంచ్ పర్శ



కోటయ్య, ఆలయ కార్యనిర్వాధికారి కాంతరెడ్డి, ఆలయ చైర్మన్ పూదరి రమేష్, ఆలయ అర్చకులు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, తహసీల్దార్, ఎంపీడీవో, ఆలయ ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషపై విద్యార్థుల్లో ఆసక్తి పెంచాలి

ధర్మపురి, ప్రభాతవార్త: తెలుగు భాష,సాహిత్యంపై విద్యార్థుల్లో మక్కువ పెంచడంతో పాటు మాతృభాష గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి అన్నారు.ధర్మపురిలో తెలుగు భాష ఫోరం ఆధ్వర్యంలో విద్యార్థులకు పద్యాల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్య పఠనం ద్వారా విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి, స్పష్టమైన ఉచ్చారణ, నైతిక విలువలు పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిణి సీతాలక్ష్మి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్, మోటివేషనల్ స్పీకర్ సంగనభట్ల దివాకర్, నిర్వాహకులు భోగ శివప్రసాద్, డా. గొల్లపెల్లి గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త



ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించే వరకు పోరాటం

బీజేపీ రాష్ట్ర నాయకుడు మర్రిపెల్లి సత్యం

పెగడపల్లి, ప్రభాతవార్త: రాష్ట్రంలో విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేసే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మర్రిపెల్లి సత్యం అన్నారు. శుక్రవారం పెగడపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం శాంతియుతంగా నిరసనకు అనుమతి కోరినా ప్రభుత్వం అనుమతించకపోవడంతో అసెంబ్లీ ముట్టడి చేపట్టాల్సి వచ్చిందన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ అడ్డుకుని అరెస్టు చేయడం అప్రజా స్వామికమని విమర్శించారు. విద్యార్థులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని, పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పల్లె మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోట మల్లేశం, ఉపాధ్యక్షుడు వరద రాము, నాయకులు అజ్మీరా ఇంద్ర నాయక్, అంకమల్ల అనిల్, కడారి రాజిరెడ్డి, కూన సాగర్, బూరుగు నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ రంగంలో జీవిత బీమా సంస్థ అగ్రగామి.

ధర్మపురి ప్రభాతవార్త.ఇన్సూ రెన్స్ రంగంలో భారతీయ జీవిత బీమా సంస్థ అగ్రగామిగా ఉందని ధర్మపురి ఎల్ఐసి కార్యాలయం మేనేజ్ శుభాకర రావు అన్నారు. ఎల్ఐసి కార్యాలయంలో గత వారం రోజుల నుండి నిర్వహిస్తున్న బీమా వారోత్సవాలు సోమవారం ముగిసాయి. చివరి రోజున ఎల్ఐసి ఏజెంట్లకు క్విజ్ కాంపిటీషన్ నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మాట్లాడుతూ జీవిత బీమా సంస్థ రూ.60 లక్షల కోట్లు ఆస్తులు కలిగి ఉందని,అలాగే రూ.40 లక్షల కోట్ల లైఫ్ ఫైండ్ ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రైవేట్ ఇన్సూ రెన్స్ కంపెనీలు ఎన్నో ఉన్నప్పటికీ, ప్రభుత్వ గ్యారెంటీ కేవలం భారతీయ జీవిత బీమా సంస్థకు మాత్రమే ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ వో రమణ, వికాసాధికారులు శ్రీకర్, మల్లేష్, ఏజెంట్లు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల సాకారం



గొల్లపల్లి, ప్రభాతవార్త: పేద, నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను నెరవేర్చేం దుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తోందని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దాసరి తిరుపతి గౌడ్ అన్నారు. మండలంలోని చిలువకోడూరులో నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన పాల్గొని రిబ్బన్ కట్ చేశారు. ఈ సందర్భంగా తిరుపతిగౌడ్ మాట్లాడుతూ ఇల్లు లేని అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి వారి సొంతింటి కలను ప్రజాపాలన ప్రభుత్వం సాకారం చేస్తుందన్నారు. అర్హులైన పేదలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని కోరారు. లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాపల్లి గంగన్న, ప్రధాన కార్యదర్శి జెల్లా అనిల్, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కటారి చంద్రశేఖర్‌రావు, సర్పంచులు మ్యాక స్వామి, చిర్ర దిలీప్, మాజీ సర్పంచ్ కందుకూరు శ్రీనివాస్, నాయకులు మజ్జు నాగన్న, నరసింహారెడ్డి, ఫక్రుద్దీన్ పాల్గొన్నారు

అర్జీల పరిష్కారంలో అధికారులందరూ చొరవ చూపాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రజావాణి అర్జీల పరిష్కారంలో అధికారులందరూ ప్రత్యేక చొరవ చూపాలని స్పష్టం చేస్తూ, వచ్చే ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతాంశంగా భావించి ఎక్కడా పెండింగ్ పెట్టకుండా తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ శ్రీరాములు సంయుక్తంగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కమాన్ పూర్ మండలం నాగారం గ్రామానికి చెందిన జి. స్వప్న తన ఇంటి నిర్మాణాన్ని అడ్డుకుంటూ స్థలాన్ని ఆక్రమించాలని చూస్తున్న జి.రమేష్ పై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సమర్పించిన వినతిపత్రంపై స్పందిస్తూ, తహసిల్దార్ కమాన్ పూర్ కు తగిన ఆదేశాలు జారీ చేశారు. అలాగే పెద్దపల్లి పట్టణానికి చెందిన వడ్డేపల్లి చైతన్య అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో బీకాం పూర్తి చేసినట్లు తెలుపుతూ ఉపాధి కల్పించాలని కోరగా, ఆ దరఖాస్తును జిల్లా ఉపాధి అధికారికి పంపి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన



షాహిదా తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని కోరుతూ అందజేసిన అర్జీని పరిశీలించి పీడీ హౌసింగ్ కు సిఫారసు చేశారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన దుగ్గంపూడి శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి సర్వేనెంబర్ 58 లోని భూమిపై హైకోర్టులో కేసు నడుస్తోందని, అక్కడ ఎలాంటి అక్రమ నిర్మాణాలు జరగకుండా కట్టడి చేయాలని కోరిన దరఖాస్తుపై స్పందించి, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ విచారణ జరిపి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

నిర్ణీత గడువులోగా సీఎంఆర్ డెలివరీ పూర్తి చేయాలి : కలెక్టర్ కోయ శ్రీహర్ష

రైస్ మిల్లర్లు, అధికారులతో సీఎంఆర్ డెలివరీ, గోదాముల లభ్యతపై ప్రత్యేక సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: నిర్ణీత గడువులోగా సీఎంఆర్ డెలివరీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ వేదికగా అదనపు కలెక్టర్ బి. శ్రీరాములుతో కలిసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల శాఖ అధికారులతో అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, 202526 ఖరీఫ్ మరియు రబీ సీజన్లకు సంబంధించిన సీఎంఆర్ బియ్యం సరఫరాలో ఎలాంటి ఆలస్యానికి తావులేకుండా నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని మిల్లర్లను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువు పాటిస్తూ సీఎంఆర్ బియ్యం అప్పగింతను వేగవంతం చేయాలని కోరారు. మరోవైపు డిఫాల్ట్‌గా మారిన రైస్ మిల్లర్లు పెండింగ్ బకాయిలను తక్షణమే క్లియర్ చేయాలని హెచ్చరించారు. బకాయిలు చెల్లించని మిల్లర్లపై రెవెన్యూ రికవరీ చట్టం కింద ఆస్తుల జప్తు చర్యలతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయక తప్పదని స్పష్టం చేశారు. బకాయిలన్నీ పూర్తిగా చెల్లించిన మిల్లర్లకు మాత్రమే రాబోయే సీజన్‌కు ధాన్యం కేటాయింపులు వర్తింపజేస్తామని తెలిపారు. మిల్లర్లు బాధ్యతగా వ్యవహరించి బకాయిలు చెల్లించి ప్రభుత్వానికి సహకరించాలని



పిలుపునిచ్చారు. అలాగే రాబోయే వానాకాలం ధాన్యం కొనుగోళ్ల ముందస్తు ఏర్పాట్లలో భాగంగా జిల్లాలో దాదాపు 2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం భద్రపరిచేందుకు అవసరమైన గోదాములను ముందే గుర్తించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కొనుగోళ్ల తర్వాత నిల్వ విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ గోదాములను ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా ఇతరులకు కేటాయించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. గోదాముల లభ్యత, నిల్వ సామర్థ్యాలు, వాటి వినియోగ తీరును ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు తేల్చిచెప్పారు. సీఎంఆర్ డెలివరీ, ధాన్యం నిల్వలు మరియు గోదాముల నిర్వహణపై అధికారులు నిరంతరం నిఘా ఉంచి ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో సాధించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీకాంత్, ఇతర అధికారులు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

పలు సమస్యలపై వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్... ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య : 62





జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు, వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూజిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు. ప్రజల నుండి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా తీసుకొని, సంబంధిత సమస్యపై సమగ్ర విచారణ జరిపి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 62 ఫిర్యాదులు, వినతులు అందాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంతో పాటు దరఖాస్తుదారులకు తగిన సమాచారం అందించాలని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో కలెక్టరెట్ లో ఏర్పాటు చేసిన 41 వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల నేపథ్యంలో 25.08.2026 నుండి 08.09.2026 వరకు నిర్వహిస్తున్న క్యాంపులో కంటి పరీక్షలు చేయించుకున్న జిల్లా అదనపు కలెక్టర్లు బి. ఎస్ లత, బి. రాజ గౌడ్.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ) బిఎస్ లత, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) బి రాజ గౌడ్, డిఆర్ఓ కె. వై ప్రసాద్, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు సత్వర న్యాయం..

గ్రీవెన్స్ డేలో ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 16 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

ఉప ముఖ్యమంత్రిని భట్టి విక్రమార్కను కలిసిన ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా ధర్మపురిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో ఉగ్ర నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు సంబంధించిన భూమిపూజ కార్యక్రమానికి జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని ఎస్పీ అశోక్ కుమార్,మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఉప ముఖ్యమంత్రి కి పూల బొకే అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు.



శభాష్ బీర్ పూర్ పోలీస్...

గంటల్లోనే కిడ్నాప్ కేసు ఛేదన.!

అభినందించిన జగిత్యాల డీఎస్పీ పురుషోత్తం రెడ్డి.

బీర్ పూర్ ప్రభాత వార్త. ఆర్థిక లావాదేవీల నేపథ్యంతో చోటుచేసుకున్న ఓ కిడ్నాప్ కేసును జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి కేవలం కొన్ని గంటల్లోనే ఛేదించారు. సాంకేతిక పరిజ్ఞానం, హ్యూమన్ ఇంటెలిజెన్స్‌ను సమర్థవంతంగా ఉపయోగించి బాధితుడి ప్రాణాలను కాపాడటంతో పాటు నిందితులను కటకటాల వెనక్కి నెట్టారు. పత్రికా ప్రకటన ద్వారా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 5న ఉదయం 11 గంటల ప్రాంతంలో రేకులపల్లి గ్రామానికి చెందిన బర్ల లక్ష్మినారాయణ అనే వ్యక్తిని హనుమకొండకు చెందిన ఆరుగురు వ్యక్తులు రెండు కార్లలో వచ్చి బలవంతంగా అపహరించారు. లక్ష్మినారాయణ తమ వద్ద తీసుకున్న అప్పు చెల్లించలేదనే నెపంతో ఈ కిడ్నాప్‌కు పాల్పడ్డారు. బాధితుడిని హనుమకొండకు తరలించే క్రమంలో పోలీసుల కళ్ళుగప్పేందుకు నిందితులు పలుమార్లు తమ ప్రయాణ మార్గాలను (రూట్లు) మార్చుకుంటూ వెళ్లారు.బాధితుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో తక్షణమే రంగంలోకి దిగిన బీర్పూర్ పోలీసులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితుల కదలికలను నిరంతరం ట్రాక్ చేశారు. నిందితుల ఫోన్లు మరియు ఇతర కీలక సాక్ష్యాలను స్వాధీనం చేసుకుని, ఆరుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.సవాలుతో కూడుకున్న ఈ కిడ్నాప్ కేసును అతి తక్కువ సమయంలో ఛేదించిన జగిత్యాల రూరల్ సీఐ దామెర సుధాకర్, బీర్పూర్ ఎస్ఐ రాజు మరియు పోలీస్ స్టేషన్ సిబ్బందిని జగిత్యాల డీఎస్పీ పురుషోత్తం రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

మా పదవులకు విలువ లేదా

అధికార పార్టీ నేతలపై వేములవాడ సర్పంచుల ఫోరం ఫైర్



వేములవాడ రూరల్ మండల పరిధిలోని గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి నిధుల విషయాల్లో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన సర్పంచులను పక్కన పెట్టి, కాంగ్రెస్ పార్టీ నాయకులే సర్వస్వమై వ్యవహరిస్తున్నారని సర్పంచుల ఫోరం తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా గౌరవ కలెక్టర్‌కు వారు ఒక అధికారిక వినతిపత్రాన్ని సమర్పించారు.ప్రధాన ఆరోపణలు మరియు సమస్యలు:.. నిధులు మరియు ఇళ్ల మంజూరులో నిరక్ష ్యం: హనుమాజీపేట, బొల్లారం, మర్రిపల్లి, నూకలమర్రి, ఎదురుగట్ల, తుర్కాశినగర్ గ్రామాలకు సంబంధించిన అభివృద్ధి నిధుల విషయంలో, అలాగే ఖిఇందిరమ్మ ఇండ్లఖి మంజూరు నియామకాల్లో సర్పంచుల ప్రమేయం లేకుండా చేస్తున్నారని ఙ్ఞలేఖలోపేర్కొన్నారు.అధికార దుర్వినియోగం:ఇందిరమ్మ కమిటీ సభ్యులు సర్పంచులకు సహకరించకుండా, వారి విలువను తగ్గిస్తూ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు... .. సమాచారం ఇవ్వకుండా చెక్కుల పంపిణీ: ఇందిరమ్మ ఇండ్లు, కల్యాణ లక్షి ్మ, షాదీ ముబారక్, మరియు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమాలకు సంబంధించి స్థానిక సర్పంచులకు ఎలాంటి ముందస్తు సమాచారం అందించడం లేదు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారం: ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగానే లబ్ధిదారులకు ఈ చెక్కులను అందజేస్తూ స్థానిక వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారని ఫోరం నేతలు ఆరోపించారు.ఈ విధంగా ఎన్నికైన స్థానిక ప్రజాప్రతినిధుల హక్కులను కాలరాస్తున్న ఈ విధానంపై సమగ్ర విచారణ జరిపి, తమకు న్యాయం చేయాలని వారు జిల్లా కలెక్టర్‌ను వేడుకున్నారు.ఫిర్యాదు చేసిన కమిటీ సభ్యులు:ఈ వినతిపత్రాన్ని సమర్పించిన వారిలో వేములవాడ రూరల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు జంకే మధు, ఉపాధ్యక్షులు సౌజన్య మల్లికార్జున్, మరో ఉపాధ్యక్షులు జాట్టు నరేష్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ షాదుల్లా, కార్యదర్శి సంధ్య తిరుపతి , మరియు కోశాధికారి ఇల్లందుల లాస్య ప్రణీత్ తదితర ప్రజాప్రతినిధులు ఉన్నారు

గ్రామంలో ఉన్న గుంతల సమస్యలు మరమ్మత్తులు చేపట్టి పరిష్కరించాలి

పూర్తిగా విఫలమైన రత్నంపేట గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామపంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయాలి



బోయిన్‌పల్లి ప్రభాతవార్త బోయిన్ పల్లి మండలం రత్నంపేట గ్రామంలో రహదారి పూర్తిగా గుంతలు ఏర్పడిన కూడా రత్నంపేట గ్రామపంచాయతీ పాలకవర్గం సమస్యను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యారని సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గురిజాల శ్రీధర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ , మండల ఎంపీడీవో స్పందించి రత్నంపేట గ్రామపంచాయతీ పాలకవర్గం మీద సమస్యలను పరిష్కరించడంలో పూర్తి నిరక్ష ్యం చేస్తున్న సందర్భంలో వారి మీద చర్యలు తీసుకొని ఇప్పటికైనా గ్రామంలో నెలకొన్న గుంతల సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఈ సందర్భంగా రత్నంపేట గ్రామ ప్రజల పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కన్వీనర్ గురజాల శ్రీధర్, ఇటిక్యాల రాజయ్య, రామంచ ప్రభాకర్, నాగరాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కలప అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్న గ్రామస్తులు.

పట్టించుకోని అటవీ అధికారులపైచర్యలుతీసుకోవాలి



తిమ్మాపూర్.ప్రభాతవార్త :లోయర్ మానేరు జలాశయం పరిధిలోని అటవీ సంపద నరుక్కుపోతున్నా.. అటవీశాఖ అధికారులు పట్టనట్టు ఉండడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో రెండు, మూడు సార్లు రామకృష్ణకాలనీ గ్రామ పంచాయతీ పాలకవర్గం చొరవ తీసుకుని కలప అక్రమ రవాణాదారులను అడ్డగించి అధికారులకు పట్టించారు.అయినప్పటికీ అధికారులు పర్యవేక్షణ చేస్తుండకపోవడంతో మళ్లీ ఆదివారం సాయంత్రం ట్రాక్టర్లో తుమ్మ కలప తరలిస్తున్న ట్రాక్టర్ను రామకృష్ణకాలనీ పాలకవర్గం అడ్డుకుని పంచాయతీ కార్యాలయానికి తరలించారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఉన్న కొద్దిపాటి అడవిని కాపాడాలని పాలకవర్గ సభ్యులు కోరుతున్నారు. సర్పంచి గుజ్జుల శ్వేతప్రణీత్‌రెడ్డి, ఉపసర్పంచి పోలం మల్లేష్, వార్డు సభ్యులు కొమ్మెర వెంకట్‌రెడ్డి, రొడ్డ శ్రీకాంత్, నాయకులు దాడి ఓదేలు, మాచర్ల అనిల్, మాచర్ల శ్రీనివాస్, కవ్వంపల్లి అంజి తదితరులున్నారు

స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధు సభ్యత్వం రద్దు చేయాలి దుండ్రపల్లి సర్పంచ్ జంగం అంజయ్య

స్పీకర్ తాత మధు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్న

రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ ను అవమానించడం

ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే

తాతా మధుసూదన్ రావు పై చర్యలు తీసుకోవాలి వెంటనే సస్పెండ్ చేయాలి

తాతా మధు వ్యాఖ్యలకు కేసీఆర్ సమాధానం చెప్పాలి

దుండ్రపల్లి సర్పంచ్ జంగం అంజయ్య



బోయిన్ పల్లి ప్రభాతవార్త తెలంగాణ శాసనసభ స్పీకర్ పై టిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతామధు చేసిన అనుచిత వ్యాఖ్యలను దుండ్రపల్లి సర్పంచ్ జంగమయ్య తీవ్రంగా ఖండించారు రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న శాసనసభ స్పీకర్ను కించపరిచేలా మాట్లాడడం ఏమాత్రం సమర్థనీయం కాదని అన్నారు.స్పీకర్ పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం కేవలం ఒక వ్యక్తిని అవమానించడం కాదని రాజ్యాంగ వ్యవస్థను శాసనసభ గౌరవాన్ని అవమానించడమేనని ప్రజాస్వామ్య వ్యవస్థలో స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని ప్రతి ఒక్కరు కాపాడాల్సి న బాధ్యత ఉందన్నారు. ఒక అట్టడుగు వర్గాల బిడ్డ దళిత బిడ్డ శాసనసభ స్పీకర్ ఉంటే మాజీ ముఖ్యమంత్రి ఉంటారని, కానీ ఆయన పార్టీకి చెందిన నాయకులు మాత్రం బయటకు వచ్చి డ్రామాలు చేస్తుంటారని అంజయ్య విమర్శించారు. స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధు పై తక్షణమే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. తాతా మధు చేసిన వ్యాఖ్యలపై టీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమాధానం చెప్పాలని అంజయ్య డిమాండ్ చేశారు తన
పార్టీకి చెందిన ఎమ్మెల్సీ రాజ్యాంగ పదవిని
అవమానించేలా మాట్లాడినా కెసిఆర్ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. శాసనసభ స్పీకర్ పదవి పట్ల కనీస గౌరవం లేని విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్యం విలువలకు విరుద్ధమని అన్నారు ఇకనైనా టిఆర్ఎస్ నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డిమాండ్

అసెంబ్లీ ముట్టడికి తరలి వెళ్లిన బిజెపి నేతల అరెస్టు.



. మానకొండూరు, ప్రభాతవార్త : తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు పిలుపుమేరకు సోమవారం హైదరాబాదులో నిర్వహించే చలో అసెంబ్లీ ముట్టడి కి జిల్లా బీజేపీ అధ్యక్షుడు సాయిని మల్లేశం ఆధ్వర్యంలో మండల బిజెపి నేతలు తరలి వెళ్తుండగా పోలీసులు మార్గమధ్యంలో బిజెపి నేతలను అడ్డుకొని అరెస్ట్ చేసి బీర్పుర పోలీస్ స్టేషన్ తరలించినట్లు తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అనుగొండ నాగేశ్వర్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు కందిరాజి రెడ్డి, కోల శ్రీనివాస్, మర్రి ఆంజనేయులను పోలీసులు అరెస్ట్ చేశాం

9వ వార్డులో సీసీ రోడ్డు లేక ఇబ్బందులు ఏండ్లు గడిచినా సిమెంట్ రోడ్డు లేదు



చిగురుమామిడి, ప్రభాతవార్త : ఏండ్లు గడిచినా, ఎంత మంది సర్పంచ్ లు మారినా తమ 9వ వార్డులో మాత్రం సిమెంట్ రోడ్డు వేయడం లేదని చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామపంచాయతీ కార్యదర్శి, సర్పంచ్, వార్డ్ మెంబర్లు కూడా చెప్పిన గానీ ఎవరు పట్టించుకోవడం లేకపోగా అధికారులు కూడా పట్టించుకోవడం లేదని 9వ వార్డు లోని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారు మాట్లాడుతూ తమ వార్డు గురించి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోని వార్డు మెంబర్లు ఎవరి ఇంటికి వారు మాత్రం సీసీ రోడ్లు పోయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్నా, ఎంత మంది సర్పంచ్ లు మారినా తమ వార్డు అభివృద్ధికి మాత్రం నోచుకోవడం లేదని అంటున్నారు. ఇప్పటికైనా సర్పంచ్, పాలకవర్గం,అధికారులు తమ వార్డును వెంటనే సందర్శించి సమస్యను త్వరిత గతిన పరిష్కరించాలని కోరుతున్నట్లు వారు తెలిపారు. ఇట్టి 9వ వార్డు సీసీ రోడ్డు సమస్య గురించి ప్రభాత వార్త గ్రామ సర్పంచ్ జంగ శిరీషను వివరణ కోరగా తాము గ్రామ అభివృద్ధికే కట్టుబడి ఉన్నామని, సీసీ రోడ్లకు సంబంధించి అన్ని వార్డుల్లో రోడ్డు వేస్తున్నామని, కొన్ని వార్డుల్లో దారికి సంబంధించి ఎదురయ్యే సమస్యలను పరిష్కరిస్తూ వెళ్తున్నామని, త్వరలోనే 9వ వార్డు లో కూడా సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని సర్పంచ్ శిరీష తెలిపారు.

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

మానకొండూర్: ప్రభాతవార్త: అసెంబ్లీ సమావేశాలకు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు బ్లాక్ టీ షర్ట్ తో వెళ్లకుండా పోలీసుల అరెస్టుకు నిరసనగా మానకొండూర్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ వరంగల్ ప్రధాన జాతీయ రహదారిపై సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలు నినాదాలు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీ సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన ప్రతిపక్ష నాయకులను అడ్డుకోవడం, అరెస్టు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆరోపించారు. ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతును అనిచివేసే విధానాన్ని విడనాడి ప్రజా సమస్యలపై తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్, మండల నాయకులు గడ్డం సంపత్, నేతలు పాల్గొన్నారు